RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :239 సోమవారం , డిసెంబర్ 22, 2025, పేజీలు -20 వెల :5/-

## 'నేనే వస్తా'.. రాష్ట్ర ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించిన కేసీఆర్..




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** చాలా కాలం తరువాత మీడియా ముందుకు వచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క అంటూ కాంగ్రెస్ సర్కార్‌కి తనదైన శైలిలో వార్నింగ్ ఇచ్చారు. ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన కేసీఆర్.. కాంగ్రెస్ సర్కార్‌పై డైరెక్ట్ వార్ ప్రకటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తెలంగాణకు ద్రోహం చేస్తున్నాయని.. తాము చూస్తూ ఊరుకోబోమన్నారు. రెండేళ్లు ఆగామని.. ఇకపై ప్రభుత్వాన్ని అడుగడునా నిలదీస్తామన్నారు. బహిరంగ సభలు పెడతామని.. జనంలోకి తానే నేరుగా వస్తానని ప్రకటించారు. ఇకపై రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని కేసీఆర్ ప్రకటించారు. ఇంట్లోకి వచ్చి దోచుకుపోతామంటే ఊరుకుంటామా? అని ప్రశ్నించారు. ఎంతసేపు రియల్ ఎస్టేట్ దందాలే తప్ప.. వేరే ధ్యాసే లేదని కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శలు -మిగతా2లో

## కవిత గురించి కేసీఆర్ ఏం వివరణ ఇస్తారో చూద్దాం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కేసీఆర్, హరీష్ రావు చేసిన తప్పిదాల వల్లే తెలంగాణ రాష్ట్రంలో నదీజలాల సమస్యలు ఉత్పన్నమైనాయని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ విమర్శించారు. వృథా ప్రాజెక్టుల కోసం కేసీఆర్ అనవసరపు ఖర్చు చేశారని ఆరోపించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందించారు. కేసీఆర్ ప్రజా జీవితంలో ఉంటే సంతోషమేనన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని తాము కోరుకుంటున్నామని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఆయన కుమార్తె కల్వకుంట్ల కవిత గురించి కేసీఆర్ ఏం వివరణ ఇస్తారో చూద్దామని తెలిపారు. అలాగే రాష్ట్రంలో గతంలో చేసిన అప్పులపై కేసీఆర్ ఏం సంజాయిషీ ఇస్తారో వేచి చూద్దామని చెప్పారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఉండాలని కాంగ్రెస్ కోరుకుంటుందని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో తాము 70 శాతం గెలిచామని పేర్కొన్నారు. -మిగతా2లో

## మహిళలకు గుడ్ న్యూస్..

● తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం..!



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మహిళా ప్రయాణికులకు ప్రత్యేక కార్డులు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఆదివారం ప్రజా భవన్‌లో ఆర్టీసీ, బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం సంక్షేమ పథకాల అమలుపై కీలక -మిగతా2లో

## అందుకే కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నా..

● కడియం శ్రీహరి క్లారిటీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మాజీ మంత్రి కేటీఆర్ పై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై విరుచుకుపడ్డారు. కేటీఆర్‌కు అహంభావం ఎక్కువ అని విమర్శలు చేశారు.




కేటీఆర్ మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆయన తన గురించి అభ్యంతరకరంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. -2లో

## హామీలపై చర్చకు సిద్ధమా..

### కిషన్‌రెడ్డికి జగ్గారెడ్డి స్ట్రాంగ్ ఛాలెంజ్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఇటీవల ఓ లేఖ రాశారు. ఈ విషయంపై కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈక్రమంలో జగ్గారెడ్డి సూటి ప్రశ్నలు సంధించారు. తన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని సవాల్ విసిరారు. సోనియాకి లేఖ రాసిన కిషన్‌రెడ్డి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన హామీలపై ప్రధానికి ఎందుకు లేఖ రాయలేదు..? -మిగతా2లో




## మేడారం మహా జాతరకు

● రాష్ట్రపతిని ఆహ్వానించిన మంత్రులు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మేడారం మహా జాతర రావాలంటూ ఆమెకు ఆహ్వాన పత్రికను అందజేసిన మంత్రులు ఆహ్వానం పలికారు. రాష్ట్రపతికి సమ్మక్క తల్లి చీరను, కంకణం, కండువ బంగారాన్ని మంత్రులు అందజేశారు. మేడారం ఘనత ను, జాతర విశిష్టతను, సమ్మక్క సారాలమ్మ తల్లుల పోరాటాన్ని, త్యాగాన్ని, అభివృద్ధి పనులను మంత్రి సీతక్క రాష్ట్రపతికి -మిగతా2లో

## గాదె ఇన్నయ్యకు 14 రోజుల రిమాండ్..



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మావోయిస్టులకు మద్దతుగా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై ప్రముఖ సామాజిక కార్యకర్త గాదె ఇన్నయ్యను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు అరెస్ట్ చేశారు. తెలంగాణలోని జనగామ జిల్లాలో ఆదివారం ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం హైదరాబాద్‌లోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆయన్ను చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలించారు.జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలంలో గాదె ఇన్నయ్య -మిగతా2లో

## మోదీ పంపిన 'చీటీ' ప్రకారమే కేసీఆర్ కదలికలు: ఆది శ్రీనివాస్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాజకీయాల్లో మరోసారి హీట్ పెరిగింది. ప్రభుత్వ విప్, కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పార్టీ కార్యాలయానికి రావడం కాదు, అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ – బీజేపీ మధ్య 'చీకటి దోస్తానా' ఉందని ఆయన ఆరోపించారు. ప్రధాని మోదీ కేసీఆర్‌కు ఒక 'చీటీ' పంపారని, ఆ పని చేయడానికే కేసీఆర్ ఇప్పుడు బయటకు వచ్చారని సంచలన వ్యాఖ్యలు చేశారు.'మునిగిపోతున్న పార్టీని కాపాడుకోవడం కోసమే కేసీఆర్ బయటకు వచ్చారు. ప్రజల కోసం కాదు. మోదీ.. కేసీఆర్ ఆరోగ్యంపై ఆరా తీయడం దేనికి సంకేతం? ఇంకా ఎంతకాలం ఈ చీకటి దోస్తానా చేస్తారు?" అని ప్రశ్నించారు. -మిగతా2లో

## ఇరిగేషన్‌ను నాశనం చేసింది కేసీఆరే..




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కి తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఇరిగేషన్‌ను నాశనం చేసింది కేసీఆరేనని ఆరోపించారు. ఆదివారం తెలంగాణ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. ఇరిగేషన్‌పై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు 90శాతం అబద్ధమని అన్నారు. కాళేశ్వరం తెలంగాణకు గుండెకాయ అన్నారని.. -మిగతా2లో

## నేడు మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి కీలక భేటీ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 22న మంత్రులతో కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో పంచాయతీ ఎన్నికల ఫలితాలపై నియోజకవర్గాల వారీగా సమీక్ష జరగనుంది. శీతాకాల అసెంబ్లీ సమావేశాల నిర్వహణ తేదీలు, అంశాలపై కూడా నిర్ణయం తీసుకునే అవకాశం -మిగతా2లో

## రైల్వే ఛార్జీల్లో మార్పులు..

### ఈ నెల 26 నుంచి అమల్లోకి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** భారతీయ రైల్వే ఛార్జీల పెంపును ప్రకటించింది. ఈ నెల 26 నుంచి ఇవి అమల్లోకి రానున్నాయి. ఆర్డినరీ క్లాస్‌లో 215 కి.మీ. కంటే తక్కువ దూరం ప్రయాణాలకు ఛార్జీలను పెంచలేదు. అంతకుమించి దూరాలకు.. ఆర్డినరీ క్లాస్‌లో కి.మీ.కు 1 పైసా, మెయిల్/ఎక్స్‌ప్రెస్ నాన్-ఏసీ, ఏసీలకు కి.మీ.కు 2 పైసల చొప్పున ఛార్జీలను పెంచింది. ఈ మార్పులతో రైల్వేకు దాదాపు రూ.600 కోట్ల మేర అదనపు ఆదాయం సమకూరుతుందని అంచనా.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# మహిళలకు గుడ్ న్యూస్..

-మొదటిపేజీ తరువాయి: మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని వ్యాఖ్యానించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రూ.255 కోట్ల ట్రిప్స్ పూర్తి అయ్యాయని పేర్కొన్నారు. పీఎం ఈ- డ్రైవ్ కింద హైదరాబాద్‌కు 2,800 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయని, నిజామాబాద్, వరంగల్‌కు 100 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించామని తెలిపారు. ఆర్టీసీ పీఎఫ్ బకాయిలు రూ.1,400 కోట్ల నుంచి రూ.660 కోట్లకు తగ్గించామని పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం తొలి రోజునే పుస్తకాలు, యూనిఫాంలు, షూస్ పంపిణీకి చర్యలు చేపట్టామని తెలిపారు. నాయీ బ్రాహ్మణ, రజక సంఘాలకు ఉచిత విద్యుత్ బిల్లుల నెలవారీ విడుదల చేస్తున్నామని అన్నారు. 100 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఒకేసారి అనుమతి ఇచ్చామని.. ఇందుకోసం కార్పొరేట్ స్థాయి భవనాల నిర్మాణం చేస్తున్నామని వివరించారు. గురుకులాల కోసం రూ.152 కోట్లు విడుదల చేశామని తెలిపారు. 30 వేల కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ చేశామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# మేడారం మహా జాతరకు రాష్ట్రపతిని ఆహ్వానించిన మంత్రులు

-మొదటిపేజీ తరువాయి: మేడారం జాతర విశేషాలను రాష్ట్రపతి ఆసక్తిగా విన్నారు. ఈ మహా జాతరకు వచ్చేందుకు కచ్చితంగా ప్రయత్నిస్తానని ఆమె తెలిపారు. మేడారం జాతర ఆహ్వాన పత్రికను అందజేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రులకు రాష్ట్రపతి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రులకు ఆప్యాయంగా నూతన వస్త్రాలను ఆమె బహుకరించారు. అలానే మేడారం మహాజాతర-2026 పోస్టర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31వరకు మేడారం జాతర నిర్వహించనున్నారు. దీనికోసం ఇప్పటికే ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ సారి భారీగా భక్తులు మేడారం మహా జాతరకు వస్తారని అధికారులు భావిస్తున్నారు.

# గాదె ఇన్నయ్యకు 14 రోజుల రిమాండ్..

-మొదటిపేజీ తరువాయి: జేనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలంలో గాదె ఇన్నయ్య నిర్వహిస్తున్న అనాథాశ్రమానికి ఆదివారం ఉదయం చేరుకున్న ఎన్ఐఏ బృందాలు, ఆయన్ను గంటకు పైగా ప్రశ్నించి అదుపులోకి తీసుకున్నాయి. ఇటీవల మరణించిన మావోయిస్టు అగ్రనేత కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ వికల్ప్ అంత్యక్రియల సందర్భంగా ఇన్నయ్య మావోయిస్టు ఉద్యమానికి మద్దతుగా రెచ్చగొట్టే ప్రసంగం చేశారని ఎన్ఐఏ ఆరోపించింది. నిషేధిత సీపీఐ (మావోయిస్ట్) సంస్థకు మద్దతు కల్పించడం, వారి కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంతో ఉండటం, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ప్రజలను పురిగొల్పడం వంటి అభియోగాలపై ఇన్నయ్యపై కేసు నమోదు చేశారు. ఆయనపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నివారణ చట్టం (ఉపా)లోని సెక్షన్లు 13, 29తో పాటు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 152 కింద కేసులు నమోదు చేసినట్లు ఎన్ఐఏ అధికారులు వెల్లడించారు. ఇన్నయ్యపై ఉపా కింద కేసు నమోదు కావడం ఇది మొదటిసారి కాదు. 'భారత్ బచావో' అనే సంస్థలో నాయకుడిగా ఉన్న ఆయనపై 2023లో కూడా ఇలాంటి కేసే నమోదైంది. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ చంద్రన్నకు నిధులు చేరవేస్తున్నారన్న ఆరోపణలతో అప్పట్లో కేసు నమోదు చేశారు. ఆ కేసులో ఖమ్మంకు చెందిన వైద్యుడు డాక్టర్ ఎం.ఎఫ్. గోపీనాథ్‌తో పాటు మరికొందరి పేర్లను చేర్చారు. గతంలో నక్సలైట్‌గా ఉండి, ఆ తర్వాత సామాజిక కార్యకర్తగా మారిన ఇన్నయ్య, ప్రభుత్వ విధానాలను, ముఖ్యంగా మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లను తీవ్రంగా విమర్శిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఎన్ఐఏ నిఘాలో ఉన్నట్లు తెలుస్తోంది. తాజా అరెస్టుతో మావోయిస్టు సానుభూతిపరులు, అర్బన్ నక్సలైట్లపై ఎన్ఐఏ తన దృష్టిని మరింత కేంద్రీకరించినట్లు స్పష్టమవుతోంది.

# మోదీ పంపిన 'చీటీ' ప్రకారమే కేసీఆర్ కదలికలు

-మొదటిపేజీ తరువాయి: గతంలో నల్ల చట్టాలకు బీఆర్ఎస్ మద్దతు ఇచ్చిందని, ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరు తొలగిస్తే బీఆర్ఎస్ నాయకులు నోరు మెదపకపోవడాన్ని విమర్శించారు. వస్తే అసెంబ్లీలో చర్చిద్దామని సవాల్ విసిరిన ఆది శ్రీనివాస్, ఎనిమిది లక్షల కోట్ల అప్పులు, కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలిపోవడం వంటి అంశాలపై కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కృష్ణా-గోదావరి జలాలను రాయలసీమకు మళ్లిస్తానని మాజీ మంత్రి రోజా ఇంటికి వెళ్లి కేసీఆర్ చెప్పారని, దీనికి తెలంగాణ ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు.

# నేడు మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి కీలక భేటీ

-మొదటిపేజీ తరువాయి:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 22న మంత్రులతో కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో పంచాయతీ ఎన్నికల ఫలితాలపై నియోజకవర్గాల వారీగా సమీక్ష జరగనుంది. శీతాకాల అసెంబ్లీ సమావేశాల నిర్వహణ తేదీలు, అంశాలపై కూడా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. MPTC, ZPTC ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం, సొసైటీ పాలక మండళ్లకు ఎన్నికల నిర్వహణ, కార్పొరేషన్ చైర్మన్ల భర్తీ, IAS, IPS అధికారుల పనితీరు, బదిలీలపై కూడా మంత్రులతో చర్చించనున్నట్లు సమాచారం.

# 'నేనే వస్తా'.. రాష్ట్ర ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించిన కేసీఆర్..

-మొదటిపేజీ తరువాయి: సర్కార్ విధానాలను ఎక్కడికక్కడ నిలదీస్తామని.. అన్యాయాలపై ప్రశ్నిస్తామన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన వడ్లు కొనే దిక్కు లేదు.. యూరియా ఇచ్చే సిస్టమ్ లేదని రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆగమాగం చేస్తుందన్నారు. వీరి పాలనా విధానాలు గమనిస్తుంటే.. అసలు తెలంగాణలో ప్రభుత్వం ఉందా? నిద్రపోతుందా? అనే అనుమానం కలుగుతోందన్నారు. ఎంతసేపు భూములు అమ్ముకుందామనే యావలోనే ఉంటే ఎలా? అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. పాలమూరు ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని ఎండగడతామని, ఉద్యమాలు చేపడతామన్నారు. భారీ బహిరంగ సభలు పెడతామని.. తాను ఆ సభకు హాజరవుతానని కేసీఆర్ చెప్పారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే.. ప్రభుత్వం నోరుమూసుకుని ఉంటుందని.. అందుకే తాము ముందడుగు వేస్తామన్నారు. 'ఇవాళ్టి వరకు ఒక లెక్క. రేపటి నుంచి మరో లెక్క. ఎక్కడికక్కడ నిలదీస్తా.. తోలు తీస్తాం. మొదటికే ముప్పు వచ్చే పరిస్థితి ఉంది. మేం ఉద్యమించక తప్పదు. ఎవరి ప్రయోజనాల కోసం ఈ ప్రభుత్వం ఉంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సర్వభ్రష్ట ప్రభుత్వం. జలదోపిడీ విషయంలో పోరాటాలు చేస్తాం. రాష్ట్ర హక్కును రక్షించుకోవడానికి ఫైట్ చేస్తాం. కళ్ల ముందు ఇదంతా జరుగుతుంటే మౌనంగా ఉండాలి, ఇష్టానుసారం మాట్లాడుతామంటే కుదరదు. ఇక నుంచి ప్రత్యక్ష పోరాటం చేస్తాం' అని కేసీఆర్ రాజకీయ యుద్ధం ప్రకటించారు.

# కవిత గురించి కేసీఆర్ ఏం వివరణ ఇస్తారో చూద్దాం: పీసీసీ చీఫ్

-మొదటిపేజీ తరువాయి: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఆయన కుమార్తె కల్వకుంట్ల కవిత గురించి కేసీఆర్ ఏం వివరణ ఇస్తారో చూద్దామని తెలిపారు. అలాగే రాష్ట్రంలో గతంలో చేసిన అప్పులపై కేసీఆర్ ఏం సంజాయిషీ ఇస్తారో వేచి చూద్దామని చెప్పారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఉండాలని కాంగ్రెస్ కోరుకుంటుందని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో తాము 70 శాతం గెలిచామని పేర్కొన్నారు. ఇక బీఆర్ఎస్ ఎక్కడుంది? అంటూ ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర మంత్రి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరిపై నిప్పులు చెరిగారు. కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి తెలంగాణకి తెచ్చింది ఏమైనా ఉందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కేంద్రంలో మీ12 ఏళ్ల పాలనపై.. తెలంగాణలో తమ రెండేళ్ల పాలనపై చర్చకు సిద్ధమా? అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు. రాష్ట్ర అభివృద్ధికి కిషన్ రెడ్డి మోకాలు అడ్డు పెడుతున్నారంటూ మండిపడ్డారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడ్డుకున్నారని విమర్శించారు. సోనియా గాంధీ ఇచ్చిన హామీల్లో మెజార్టీ అంశాలను ఇప్పటికే తాము నెరవేర్చామని ఆయన స్పష్టం చేశారు. ఇంతకీ కేసీఆర్ ఏమన్నారంటే.. ? ఆదివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్రకార్యవర్గ సమావేశం జరిగింది. దీనిలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యవర్గ సభ్యులతో కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మెరుగైన ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజా వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు.. తనను దూషించడమే రాష్ట్ర ప్రభుత్వ విధానమని విమర్శించారు. పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తులతో జరిగితే బీఆర్ఎస్ సత్తా ఏమిటో తెలిసేదన్నారు. గర్వంతో ఎగిరే కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ప్రజలే బుద్ధి చెప్పారని అభిప్రాయపడ్డారు. తాము అధికారంలో ఉన్నప్పుడు అహంకార వైఖరి ప్రదర్శించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి.. రెండేళ్లు అవుతున్నా.. ఒక్క కొత్త పాలసీ తీసుకురాలేదని విమర్శించారు. తెచ్చిన పాలసీ కూడా రియల్ ఎస్టేట్ కోసమేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఒకప్పుడు యూరియా ఇంటికి, చేను వద్దకు వచ్చేదన్నారు కానీ ప్రస్తుతం యూరియా కోసం కుటుంబమంతా లైన్‌లో నిలబడే పరిస్థితి వచ్చిందని కేసీఆర్ విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పైవిధంగా స్పందించారు.

# అందుకే కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నా..

-మొదటిపేజీ తరువాయి: కేసీఆర్ కంటే తాను వయసులో రెండేళ్లు పెద్దవాడినని ప్రస్తావించారు. కేసీఆర్ పదేళ్లు ముఖ్యమంత్రిగా చేస్తే... తాను 14ఏళ్లు మంత్రిగా పనిచేశానని గుర్తుచేశారు. ఘన్‌పూర్ ప్రజలను అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తున్నానని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబం అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుందని ఆరోపణలు చేశారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధిక సర్పంచులను గెలుచుకున్నామని తెలిపారు. నియోజకవర్గంలో 1,25,000 ఓట్లు వచ్చాయని వివరించారు. గతంలో కంటే ఎక్కువ బలపడ్డామని అన్నారు. ఎవరికీ అధికారం శాశ్వతం కాదని.. అవకాశం వచ్చినప్పుడు నిజాయితీగా పని చేస్తే ప్రజలు గుర్తు పెట్టుకుంటారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున మన సర్పంచులు సద్వినియోగం చేసుకుని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. తాను మాట ఇచ్చిన మాట ప్రకారం ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులకు ప్రతీ గ్రామానికి రూ.10 లక్షల నిధులు ఇస్తానని స్పష్టం చేశారు. మీరు నిజాయితీగా, నీతిగా, ఎక్కడ అవినీతి లేకుండా పని చేయాలని ఆదేశించారు. బీఆర్ఎస్‌కు గ్రామాల్లో ఉనికి లేకుండా పోయిందని విమర్శించారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి. తాను నియోజకవర్గంలో గెలిచినా కానీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను బీఆర్ఎస్ తరపున గెలిచినా కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని స్పష్టం చేశారు. అనేక సంవత్సరాలుగా పార్టీ ఫిరాయింపులు జరుగుతున్న ఎంతమందిపై అనర్హత వేటు పడిందని ప్రశ్నించారు. కేటీఆర్ సిగ్గు లేని మాటలు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. నియోజకవర్గ అభివృద్ధికి రూ.1400 కోట్ల నిధులు తీసుకువచ్చానని గుర్తుచేశారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి. ప్రతీ గ్రామానికి సాగు నీరు ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నానని వివరించారు. కేటీఆర్ అవినీతిలో కూరుకుపోయి ఈరోజు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. ఆయనకు ముఖ్యమంత్రి కావాలనే ఆశ ఉన్నట్లుందని చెప్పుకొచ్చారు. కొందరు తన బొమ్మను అడ్డం పెట్టుకుని ఊరేగుతున్నారని ఎద్దేవా చేశారు. నియోజకవర్గం తనకు దేవాలయం లాంటిదని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే తన నిర్ణయం ఉంటుందని తేల్చిచెప్పారు. కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు సరిగా పని చేయలేదని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్‌రెడ్డితో, కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తున్నానని కడియం శ్రీహరి స్పష్టం చేశారు.

# హామీలపై చర్చకు సిద్ధమా.. కిషన్‌రెడ్డికి జగ్గారెడ్డి స్ట్రాంగ్ ఛాలెంజ్

-మొదటిపేజీ తరువాయి: అని ప్రశ్నించారు. మోదీని ప్రశ్నించలేని కిషన్‌రెడ్డి లేఖకు వాల్యూ లేదని విమర్శించారు. ఆదివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు జగ్గారెడ్డి. బీజేపీకి అవకాశమిస్తే విదేశాల్లో ఉన్న నల్లధనం తెస్తామని మోదీ అన్నారని ప్రస్తావించారు. దేశంలో ఉన్న పేదలకు ఒక్కొక్కరికీ రూ. 15 లక్షలు ఇస్తామని అన్నారని గుర్తుచేశారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారని .. 11 ఏళ్లు అయినా ఆయన ఇచ్చిన మాట ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. తెలంగాణ, ఏపీలో మోదీ జీరో అని ఎద్దేవా చేశారు. సోనియా గాంధీని ప్రశ్నించే నైతిక హక్కు బీజేపీ నేతలకు లేదని విమర్శించారు జగ్గారెడ్డి. కాంగ్రెస్ ఏం చేసిందో తాను చెబుతానని అన్నారు. సోనియా గాంధీ హామీ ఇచ్చిన మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మహిళలకు రూ.2500 ఇస్తామన్న హామీ త్వరలోనే అమలు చేస్తామని అన్నారు. రైతు భరోసాలో రూ. 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేశామని తెలిపారు. వరి పంటకు రూ.500లు బోనస్ ఇస్తున్నామని.. వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇచ్చే పథకం ప్రాసెస్‌లో ఉందని చెప్పుకొచ్చారు జగ్గారెడ్డి. కౌలు రైతులను గుర్తించే పనిలో తమ ప్రభుత్వం ఉందని అన్నారు. గృహజ్యోతిలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని వివరించారు. ఇళ్ల స్థలాలు లేని దగ్గర రైతుల నుంచి భూమి కొని పేదలకు ఇచ్చేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టామని పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంచామని అన్నారు. రూ.4000ల పెన్షన్ కోసం డబ్బులు సమకూర్చుకుంటున్నామని తెలిపారు. ఇచ్చినవి చెబుతున్నాం... ఇవ్వనివి కూడా క్లారిటీగా చెబుతున్నామని వివరించారు. సన్నబియ్యం, రేషన్ కార్డులు ఇస్తున్నామని... తాము చెప్పిన దాంట్లో రెండేళ్లలో 70 శాతం అమలు చేశామని చెప్పుకొచ్చారు. మోదీ చెప్పిన రెండు హామీల్లో 11 ఏళ్లు గడిచినా ఇంకా దిక్కు లేదని మండిపడ్డారు. మోదీ హామీలపై, కాంగ్రెస్ హామీలపై కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు సిద్ధమా? అని ఛాలెంజ్ చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీల నాయకత్వంలో ఇచ్చిన 13 హామీల్లో 10 హామీలు పూర్తి చేశామని స్పష్టం చేశారు. వంద రోజుల్లో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తామన్న మోదీ 11 ఏళ్లు గడిచినా ఎందుకు చేయలేదని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

# ఇరిగేషన్‌ను నాశనం చేసింది కేసీఆరే.. మంత్రి ఉత్తమ్ స్ట్రాంగ్ కౌంటర్

-మొదటిపేజీ తరువాయి: రూ.1. 80వేల కోట్లతో కట్టిన ప్రాజెక్ట్ వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం జరగలేదని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోవడానికి కారణం.. కేసీఆరేనని ఫైర్ అయ్యారు. ప్రజల భవిష్యత్తును కేసీఆర్ తాకట్టు పెట్టారని ఆరోపించారు. కాళేశ్వరం నిర్మాణం తీరును డ్యామ్ సేఫ్టీ అథారిటీ, సుప్రీంకోర్టు జడ్జి కూడా తప్పుపట్టారని ప్రస్తావించారు. కూలిపోయిన ప్రాజెక్టులు కట్టి ఇరిగేషన్ గురించి కేసీఆర్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. రూ.38,500 కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును రూ.లక్ష కోట్లకు ఎందుకు పెంచారని ప్రశ్నల వర్షం కురిపించారు. కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు అంచనా పెంచారని ఆరోపించారు. రూ.18 వేల కోట్లతో సీతారామ ప్రాజెక్టు నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నా కేసీఆర్ దేవాదుల ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. రూ.లక్షల కోట్ల అప్పుతెచ్చి కూడా ప్రాజెక్టు పూర్తి చేయలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# భూమి దిశగా దూసుకొస్తున్న స్టార్ లింక్ శాటిలైట్..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఎలాన్ మస్క్ కు చెందిన స్టార్ లింక్ ప్రాజెక్టు శాటిలైట్లలో ఒకటి అదుపుతప్పి భూమి దిశగా దూసుకొస్తోంది. ఆ శాటిలైట్ లోని ప్రొపల్షన్ ట్యాంకులో ఉన్న గ్యాస్ తీవ్ర వేగంతో బయటికొచ్చేసిందని, దాంతో ఆ శాటిలైట్ ఒక్కసారిగా 4 కిలోమీటర్ల కిందికి వచ్చేసిందని స్పేస్ ఎక్స్ సంస్థ వెల్లడించింది. డిసెంబరు 17 నాటికి భూమి నుంచి 418 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఈ ఉపగ్రహండ మరో వారం రోజుల్లో భూవాతావరణంలోకి ప్రవేశించి కూలిపోతుందని వివరించింది. అయితే, దీనివల్ల భూమికి ఎలాంటి ప్రమాదం లేదని, అదే సమయంలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి కూడా ఎలాంటి ముప్పు లేదని స్పేస్ ఎక్స్ స్పష్టం చేసింది. భూవాతావరణంలోకి ప్రవేశించగానే, ఆ శాటిలైట్ కాలిపోతుందని తెలిపింది.కాగా, కూలిపోతున్న స్టార్ లింక్ శాటిలైట్ శకలాలను వరల్డ్ వ్యూ-3 అనే ఉపగ్రహం 241 కిలోమీటర్ల దూరం నుంచి ఫోటోలు తీసింది.

# గీతంను సందర్శించిన ట్రిపుల్ ఐడీ హైదరాబాద్ మేనేజింగ్ కమిటీ

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 21 తెలంగాణ పత్రిక

ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ (ఐఐఐడీ), హైదరాబాదు ప్రాంతీయ చాప్టర్ యొక్క మేనేజింగ్ కమిటీ సభ్యులు అధికారక సందర్శనలో భాగంగా, హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ను ఇటీవల సందర్శించారు. సందర్శనలో భాగంగా, ఆర్కిటెక్చర్ స్కూల్ విద్యా వ్యవస్థ, అక్కడి స్థితిగతులు, కీలకమైన మౌలిక సదుపాయాలను కమిటీ సమీక్షించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టూడెంట్స్ వర్క్ ఎగ్జిబిషన్ ప్రధాన ఆకర్షణగా నిలవగా, కమిటీ సభ్యులు అక్కడున్న విద్యార్థులతో నేరుగా సంభాషించారు. ఆవిష్కరణ, డిజైన్ సున్నితత్వం, విద్యాపరమైన కఠోరతను ప్రతిబింబించే






విద్యా ప్రాజెక్టుల ప్రత్యేక ప్రదర్శనను కూడా కమిటీ సభ్యులు వీక్షించారు. ట్రిపుల్ ఐడీ ప్రతినిధి బృందాన్ని ఉద్దేశించి గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ ఆర్. బందన్ కుమార్ మిశ్రా ప్రసంగించారు. ఆర్కిటెక్చర్ విద్యలో రాణించడానికి సంస్థ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించడంతో పాటు ట్రిపుల్ ఐడీ హైదరాబాదు చాప్టర్ సహకారం యొక్క ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. అర్థవంతమైన విద్య, వృత్తిపరమైన సహకారాల ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్శనను అసిస్టెంట్ ప్రొఫెసర్ స్నిగ్ధ రాయ్ సమన్వయం చేశారు.

# సౌత్ ఇండియాలోనే అతిపెద్ద బీరంగూడ గోశాల వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 21 తెలంగాణ పత్రిక

సౌత్ ఇండియాలోనే అతిపెద్ద గోశాలగా పేరుగాంచిన బీరంగూడ గోశాల గోవుల సంరక్షణ కోసం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) అన్నారు. ఆదివారం బీరంగూడలో నిర్వహించిన గోశాల 15వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోశాల ప్రాంగణంలోని శ్రీకృష్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం గోవులకు ప్రసాదాలు తినిపించారు. గోసేవతో పాటు ఆధ్యాత్మిక,





సామాజిక సేవల ద్వారా గోశాల ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నాగేష్, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, గోశాల నిర్వాహకులు దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

కొడిమ్యాల డిసెంబర్ 21. తెలంగాణ పత్రిక.

ఇటీవలే నూతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డా. ఆకుల శ్రీనివాస్ చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ భేటీలో జిల్లాలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వ ఆరోగ్య పథకాల అమలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు



తదితర అంశాలపై చర్చించినట్లు సమాచారం. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డా. ఆకుల శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందనలు తెలియజేస్తూ, ప్రజారోగ్య రంగంలో సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఆకుల శ్రీనివాస్‌తో పాటు జిల్లా ఉప వైద్యాధికారి డా. ఎన్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఈ నెల 23 న “మీ డబ్బు , మీ హక్కు” పై ప్రత్యక అవగాహనా సదస్సు

-లీడ్ బ్యాంక్ మేనేజర్ జి. జయ ప్రకాష్.

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిదిలో ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా “మీ డబ్బు మీ హక్కు” అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకొని ఆర్థికపరమైన ఆస్తులు (సొమ్ము) సమస్యను పరిస్కరించేందుకు చేపట్టిన కార్యక్రమము ఈ నెల 31 వరకు కొనసాగుతుందని లీడ్ బ్యాంక్ మేనేజర్ జి. జయ ప్రకాష్ ఆదివారం ఒక



ప్రకటనలో తెలిపారు. 10 సంవత్సరాలు ఆ పైన క్లెయిమ్ చేసుకోని బ్యాంక్ పొదుపులు, ఇన్సూరెన్స్ ఖాతాలు , తదితరాలు క్లెయిమ్ చేసుకొనేందుకు వీలు కల్పించాలనే లక్ష్యంతో ఆర్బిఐ , సెబీ, , బాంకులు ఉమ్మడి శిబిరాలు నిర్వహిస్తాయిని ఇందులో బాగంగా ఈ నెల 23 వ తారీకున (మంగళవారం) జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్ లో ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరుకు శిబిరం నిర్వహించనట్లు ఎల్ డి ఎం తెలిపారు. ఆర్థిక పరమైన ఆస్తులు వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు శిబిరంలో బ్యాంక్ శాఖ , భీమా సంస్తని , సంప్రదించి సలహాలు తీసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నీరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్థాపర్

ఏటూరునాగారం మండల కేంద్రంలోని రాంనగర్ గ్రామానికి చెందిన బంధు క్రిష్ణ,బతుకమ్మ దంపతులకు ఇద్దరూ అమ్మాయిలు అందులో మొదటి అమ్మాయికి ఇటీవల ఆరోగ్యం క్షీణించి భద్రాచలంలోని ప్రైవేటు హాస్పిటల్లో ఆపరేషన్ జరిగింది. చాల ఖర్చు అయ్యిందానీ తెలుసున్న బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గద్దె జయక్రిష్ణ ఆర్థిక సహాయం కింద రెండువేల రూపాయలు ఇచ్చి ధైర్యం చెప్పారు. ఈ విషయాన్ని మండల పార్టీకి తెలియచేసి ఎంతో కొంత ఆర్థిక సహాయం ఇంకొంచెం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. కన్నీటితో పర్వం అయినా ఆ కుటుంబం ఇంతవరకు ఎవరూ రాని మా ఇంటికి జయక్రిష్ణ యువకులతో మీరు వచ్చి సహాయం అందించినందుకు చాల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న యువకులు పాల్గొన్నారు.

# దుంపేట సర్పంచ్, ఉప సర్పంచ్ బిజెపిలో చేరిక

కథలాపూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 21

నూతనంగా ఎన్నికైన కథలాపూర్ మండలం లోని దుంపేట గ్రామ సర్పంచ్ మల్యాల రమేష్, ఉపసర్పంచ్ లు ఆదివారం రోజున కరీంనగర్ లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీఆరెస్ పార్టీ నుండి బీజేపీ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు వేసి,శాలువాలతో ఘనంగా సన్మానించారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని రమేష్



తెలిపారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ కథలాపూర్ మండల శాఖ అధ్యక్షులు మల్యాల మారుతి,కోడిపెల్లి గోపాల్ రెడ్డి,గాంధారి శ్రీనివాస్,రాచమడుగు వెంకటేశ్వర్రావు,రవీందర్ రెడ్డి, మల్లయ్య,దండిక లింగం, చెన్నవేని రాజేందర్, నూకల అజయ్,ఆకుల శ్రీకాంత్, చంద్రశేఖర్, దొప్పల సతీష్, యాటకార్ల నవీన్,వంశీ, రాజు,సుద్దాల పవన్,ఔట్ల సాగర్,దుబ్బాక అజయ్,అవినాష్, రంజిత్, శివసేన, హిందూ యువసేన సభ్యులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచుల ప్రమాణస్వీకారం... కొలువుదీరనున్న నూతన పాలకవర్గం

చండూరు తెలంగాణ పత్రిక డిసెంబర్ 21

పంచాయతీ ఎన్నికలు ముగియడంతో కొత్తగా ఎన్నికైన పాలకవర్గాలు. సోమవారం ప్రమాణస్వీకారం చేయనున్నాయి. రెండేళ్లుగా పాలకవర్గం లేక నిరాదరణకు గురైన గ్రామపంచాయతీ భవనాలకు మరమ్మతు, రంగు లు వేసే పనులను శనివారం నుంచి కార్యదర్శులు చేపట్టారు. చండూరు మండలంలో మొత్తం 19 గ్రామపంచాయతీల్లో ఒక గ్రామం ఏకగ్రీవం కాగా 18 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. దీంతో 19 మంది నూతన సర్పంచులు ఉప సర్పంచులు, 166 మంది వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కొత్త పాలకవర్గాలు కొలువు దీరేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించక పోయినప్పటికీ గ్రామపంచాయతీల్లోని జనరల్ ఫండ్స్ ద్వారా భవనాలకు రంగులు వేయడం, కిటికీలు, తలుపులకు మరమ్మతు చేస్తున్నారు. విద్యుత్ లైట్లు, ఫ్యాన్లను ఫర్నిచర్ ను ఏర్పాటు చేస్తున్నారు.గ్రామపంచాయతీ భవనంలో సర్పంచ్ సీటుతో పాటు వార్డుసభ్యులకు కొత్తకుర్చీలు, ఏర్పాటుచేశారు.గత రెండు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలలో సర్పంచ్ లు లేకపోవ డంతో గ్రామాల్లో ఆ లోటు స్పష్టంగా తెలిసింది. అయితే గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయా అని గ్రామాలల్లో ప్రజా ప్రతినిధులు, ప్రజలు, రాజకీయ పార్టీ నాయకులు వేచి చూశారు. అయితే ఈ రెండు ఏండ్ల ఎదురుచూపు తరువాత గ్రామాల్లో ప్రధానమైన ఓట్ల పండగకు తెరపడింది. నూతనంగా ఏర్పాటు అవుతున్న పాలకవర్గంపై గ్రామాలలో విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం, కాల్వలు, వ్యవసాయ బావులు, చెరువుల




అభివృద్ధి లాంటి మౌలిక సదుపాయాల అంశాలపై దృష్టి సాధించాల్సి ఉంది. కొత్త సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామపంచాయతీ సభ్యులు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా పనిచేయాలని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

# చేనేత వ్యక్తిగత రుణాలు మాఫీ చేయాలి

చండూరు గట్టుప్పల్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 21



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాలు వెంటనే మాఫీ చేయాలి. లక్ష రూపాయలు మాపి ప్రకటించి ఏడాది గడిచిన నేటికీ రుణమాఫీ కాలేదు ఇది ఎంతవరకు సంజయమని గట్టుపల చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అందె రామచందర్ ప్రశ్నించారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బ్యాంకు లోను తీసుకొని జీవన ప్రయాణం చేస్తున్న చేనేత కార్మికులు ఈ రుణమాఫీ పై ఆశలో ఉన్నారని తెలిపారు. ఇటీవల జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, చేనేత కార్మికులకు పది రోజుల్లో రుణమాఫీ చేస్తామని చెప్పారు. ఎన్నికల కోడ్ ముగిసినందున వెంటనే రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

# బండల మల్లన్న జాతర ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జీఎంఆర్

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 21 తెలంగాణ పత్రిక

పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో గల బండల మల్లన్న జాతర మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆదివారం ఆలయ ప్రాంగణంలో పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చే జనవరి 3, 4 తేదీల్లో బండల మల్లన్న జాతరను భక్తిశ్రద్ధలతో



నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని విభాగాల్లో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మల్లేష్ యాదవ్, ఇతర కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యపు ‘గుంత‘.. ఇంకెన్ని ప్రాణాలు బలి కావాలి?

-నిర్లక్ష్యానికి నిలువుటద్దం జన్నారం-ధర్మారం కల్వర్టు!
-ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినా పట్టించుకోరా?
-స్థానిక యువత గొంతు విప్పుతున్నా వినబడదా?
-నెలలు గడుస్తున్నా ‘నిధులు లేవు‘ అనే సాకులు ఇంకా ఎన్ని రోజులు?

తెలంగాణ పత్రిక ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 21:

అది ఒక సాధారణ రోడ్డు కాదు.. మృత్యువు మాటు వేసిన దారి. జన్నారం నుండి ధర్మారం వెళ్లే దారిలో ఇరిగేషన్ కెనాల్ కల్వర్టు పైన ఏర్పడిన ఒక గుంత ఇప్పుడు ప్రజల పాలిట యమపాశంగా మారింది. నెలలు గడుస్తున్నా, ప్రమాదాలు జరుగుతున్నా అధికారుల



గుండె కరగకపోవడం పౌర సమాజాన్ని విస్మయానికి గురిచేస్తోంది.అధికారులారా.. కళ్లు తెరవండి! ఈ రోడ్డుపై ప్రయాణించాలంటేనే వాహనదారులు వణికిపోతున్నారు. కల్వర్టు మధ్యలో ఉన్న ఈ గుంత వాహనాల టైర్లను మింగేస్తోంది.

**నిరసన సెగ**

“మేము ఓట్లు వేసింది మా ప్రాణాలు గాల్లో కలవడానికేనా?“ అని స్థానిక యువత నిలదీస్తున్నారు. అధికారులు ఫిర్యాదులను చెత్తబుట్టలో వేయడం వల్లే ఇక్కడ రక్తపు చుక్కలు చిందిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అలసత్వం వల్ల జరిగే ప్రతి ప్రమాదానికి వారే బాధ్యత వహించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

**డిమాండ్:**

తక్షణమే సదరు కల్వర్టుపై మరమ్మతులు చేపట్టాలి. కేవలం గుంత పూడ్చడం కాకుండా, శాశ్వత ప్రాతిపదికన సిమెంట్ పనులు పూర్తి చేయాలి. లేనిపక్షంలో ధర్మారం-జన్నారం రహదారిని దిగ్బంధం చేస్తామని యువత హెచ్చరిస్తోంది.

# మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు మాజీ సీఎం కేసీఆర్ అభినందనలు

దేవరుప్పుల, డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఆదివారం ఫోన్లో అభినందనలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర మాజీ మంత్రి, టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా అభినందించారు.ఇటీవలే జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక,



మెజారిటీ సర్పంచ్ స్థానాలు పొందిన సందర్భంగా వారు దయాకరావును అభినందించారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కాలంలో గ్రామాల్లో పోయలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తోందన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లోని దేవరుప్పుల, పాలకుర్తి, తొర్రూర్ మండలాల్లో అత్యధిక సర్పంచులను తమ పార్టీ గెలుచుకుందన్నారు. రానున్న జడ్పిటిసి, ఎంపీపీ ఎన్నికల్లో తమ పార్టీ అత్యధిక మెజార్టీ సీట్లు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయ సహకారాలు అందేలా చేస్తా --- ఎమ్మెల్యే జారె



తెలంగాణ పత్రిక దమ్మపేట డిసెంబర్ 21

హైదరాబాద్ నిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన వివిధ గ్రామాల అనారోగ్య బాధితులు చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆసుపత్రిని సందర్శించి వారిని పరామర్శించారు ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు ప్రభుత్వం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు అలాగే త్వరగా కోలుకుని ఆరోగ్యంగా ఇంటికి చేరాలని ఆకాంక్షించారు అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం తనకు అత్యంత ప్రాధాన్యమని అవసరమైన సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండటమే తన బాధ్యతని ఈ సందర్భంగా తెలిపారు.

## జిమ్,ఫిట్నెస్ సెంటర్ ను ప్రారంభించిన మర్రి నిరంజన్ రెడ్డి



ఆదిభట్ల మున్సిపాలిటీ డిసెంబర్ 21( తెలంగాణ పత్రిక):-

మారుతున్న ఆహారపు అలవాట్లు,జీవన విధానంలో ఒత్తిళ్ల నుండి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ వ్యాయామం తప్పనిసరిగా చేయాలని టీపీసీసీ సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని టిసిఎస్ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన జీవి ఫిట్నెస్ క్లబ్ సెంటర్ ను ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు.యువత వ్యాయామం పట్ల శ్రద్ధ పెట్టడం వలన శరీరం దారుఢ్యంతో పాటు,మానసిక ఉల్లాసాన్ని పొందుతారన్నారు.అనంతరం శారీరక దృఢత్వం కోసం నిత్యం జిమ్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నిర్వాకులు జీ వెంకటప్రసాద్, రవిరాజ్, నాయకులు కోరే జంగయ్య,పాండు రంగారెడ్డి,పల్లె గోపాల్ గౌడ్, పల్లె రజనీకాంత్ గౌడ్,బండ రాజు,మైపాల్,ప్రభాకర్ రెడ్డి, పల్లె శ్రీకాంత్ గౌడ్, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బకాయి వసూళ్లకు విన్నూత్న ఆఫర్

-చండూరు టౌన్ లైన్ మాన్ షరీఫ్ పాష

చండూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 21



చండూరు మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సంబంధించి ఇంటి బకాయి బిల్లులకు మరియు దుకాణపుల బకాయి బిల్లులకు వినూత్న ఆఫర్ ప్రకటించాడు చండూరు టౌన్ లైన్ మాన్ యం.డి.షరీఫ్ పాష. ఈ సంవత్సరం డిసెంబర్ నెల వరకు ఉన్న గృహ మరియు వాణిజ్య కరెంటు బకాయి బిల్లులు పూర్తిగా చెల్లిస్తే విద్యుత్ వినియోగదారుల అవసర నిమిత్తం వారికి ఒరిజినల్ టపారియా టెస్టర్ ఇవ్వబడుతుందని ఇట్టి అవకాశం డిసెంబర్ 30 వ తేదీ వరకే ఉంటుందని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇట్టి వినూత్న ఆఫర్ ను ప్రకటించినందుకు వినియోగదారులు ఆయనను ప్రశంసిస్తున్నారు.అలాగే ప్రతి నెల గృహ మరియు వాణిజ్య సంస్థలు గడువు తేది లోపల కరెంటు బిల్లులు చెల్లించాలని లేనిచో అపరాధ రుసుము విధించి ఎట్టి సమాచారం లేకుండా నే విద్యుత్ కనెక్షన్ ను తొలగించబడుతుందని ఆయన అన్నారు.

## పార్థివదేహానికి నివాళులర్పించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం

జహీరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 21(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ అల్లిపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ మహ్మద్ హానీఫ్ మరణించిన విషయం తెలిసి ఈ రోజు ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై నరోత్తం వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కె సుభాష్ రెడ్డి యస్ గోపాల్ తదితరులు ఉన్నారుద

## సోమార్ పేట ఘటన పై కాంగ్రెస్ ఉక్కుపాదం

కామారెడ్డి, డిసెంబర్ 21,( తెలంగాణ పత్రికజిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని తాడ్వాయి మండలంసోమార్ పేట లో చోటుచేసుకున్న దురదృష్టకర ఘటన పై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కఠిన నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన పార్టీ నాయకత్వం, ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవీ నుంచి కురుమ సాయిబాబా ను తొలగిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆయన తన ప్రకటనలో సోమార్ పేట ఘటనలో దోషులు ఎవరైనా సరే,వారు ఏ స్థాయిలో ఉన్నా సరే చట్టం ముందు తప్పించుకునే అవకాశం లేదు. వారికి కచ్చితంగా శిక్ష పడుతుంది. ఈ దుర్ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ గౌరవానికి భంగం కలిగించే చర్యలను సహించేది లేదని,అందుకే తక్షణమే మండల అధ్యక్షుడిపై వస్తున్న ఆరోపణలపై చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేశారు. ఎల్లారెడ్డి కాంగ్రెస్ రాజకీయాల్లో ఈ నిర్ణయం ఒక్కసారిగా ప్రకంపనలు సృష్టించింది. సొంత పార్టీకి చెందిన కీలకవ నేతపైనే అధిష్టానం వేటు వేయడం ద్వారా, అరాచకానికి పాల్పడే వారి విషయంలో పార్టీ ఎంత కఠినంగా ఉంటుందోననే సంకేతాలను పంపినట్లయింది. ఈ నిర్ణయంతో ఎల్లారెడ్డి కాంగ్రెస్ శ్రేణుల్లో పెద్ద చర్చ మొదలైంది. తప్పు చేస్తే సొంత పార్టీ వారినైనా వదిలిపెట్టబోమని ఎమ్మెల్యే పంపిన ఈ సందేశం ఇప్పుడు నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారింది.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

-ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి,సూదిని మనోహర్ రెడ్డి.

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

మాడుగుల మండల కేంద్రంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రయాణించారు.తొమ్మిది రోజుల పాటు మాడుగుల పట్టణ కేంద్రంలో శ్రీ వాసవి ఫంక్షన్ హాల్ లో ఉచిత కంటి వైద్య శిభిరం సేవలను ఉద్దేశించి సూదిని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా కంటి వైద్య సేవలు అందించడం అత్యంత అభినందనీయమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని,ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఖరీదైన వైద్యానికి దూరంగా ఉన్నవారికి ఎంతో ఉపయోగపడుతుందని,కంటి పరీక్షలతో పాటు, కంటి శుక్లాల ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నారని,అలాగే అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు అందజేస్తున్నట్లు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఇప్పటికే వెల్దండ, ఆమనగల్, కల్వకుర్తి మండలాలలో విజయవంతంగా ఉచిత కంటి వైద్య శిభిరాలు నిర్వహించి ఎంతోమంది నిరుపేదలకు విజయవంతంగా కంటి చూపును



అందించారని, మాడుగుల మండలంలో వారు నాల్గవ క్యాంప్ ను ఏర్పాటు చేయడం సంతోష కరమని, ప్రముఖ వైద్య నిపుణులు శంకర నేత్రాలయ చెన్నై వారిని మన ప్రాంతానికి తీసుకొచ్చి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తున్న సుంకిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మొదటి



రోజు శిబిరాన్ని దాదాపు 300 మందికి పైగా సందర్శించగా 200 మందివరకు విజయవంతగా కంటి పరీక్షలు నిర్వహించామని పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకుంటున్నారని, నిరుపేదలు, వృద్ధులు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకావాలని తెలియజేశారు.కార్యక్రమంలో అభ్యుదయ భారత్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ సూదిని మనోహర్ రెడ్డి గారితో పాటు,ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి,మాడుగుల గ్రామ నూతన సర్పంచ్ ముధేంటి రజిత దేవయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్, తో పాటు ఐక్యత ఫౌండేషన్ మండల ఇంచార్జ్ జైపాల్ రెడ్డి, మరియు సభ్యులు నాగిళ్ళ శివ, ఎరుకలి శివ తదితరులు సుంకిరెడ్డి అభిమానులు ఉన్నారు..

## మాజీ సర్పంచ్ స్మారకర్థం జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీలు ప్రారంభం

కథలాపూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 21

ఊటుపల్లిలో కీ॥శే॥ గజెల్లి బుచ్చిరాజం మాజీ సర్పంచ్ స్మారకార్తం జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ పోటీలను ప్రారంభించిన కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు, అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్స్ అందించినారు అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాల్లో ఈ జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమని యువతీ యువకులు చరవాణి వదిలి క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని క్రీడల వలన స్నేహభావం ఏర్పడతాయని గెలుపు ఓటములను సమానంగా తీసుకుని, విద్యార్థి దశ నుండి క్రీడాకారులుగా రాణించాలని అన్నారు కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్




రామచంద్రం గారు మాట్లాడుతూ క్రీడల వలన ప్రభుత్వ ఉద్యోగంలో రిజర్వేషన్ ఉంటుందని ప్రతి ఒక్కరూ క్రీడాకారులుగా రాణించాలని కోరారు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి ఈ పోటీల్లో 220 మంది క్రీడాకారులు పాల్గొన్నారనీ తెలిపారు. అండర్ 16/18/20/మెన్, ఉమెన్ బాలబాలికలు యువతీ యువకులకు ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని గెలుపొందిన క్రీడాకారులను వచ్చే నెల తేదీ 02/01/2026 రోజున హైదరాబాదులో గచ్చిబౌలి స్టేడియం లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు గెలుపొందిన క్రీడాకారులకు బంగారు ,వెండి ,కాంస్య పథకాలు మెరిట్ సర్టిఫికెట్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన గ్రామ సర్పంచ్ , పాల లక్ష్మి నవీన్ ఉప సర్పంచ్ ముద్దం శేఖర్, మాజీ సర్పంచ్ గంగారం, మాజీ ఉపసర్పంచ్ అడ్డగట్టు భూమయ్య మరియు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సంఘం ఉపాధ్యక్షులు & న్యాయవాది గజెల్లి రాందాస్, కోశాధికారి బి కొమురయ్య, అంజయ్య, కార్తీక్, సాగర్, నరేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఐఎఫ్టీయూ జాతీయ సమావేశాలకు హాజరైన కొత్తగూడెం ప్రతినిధులు

-కాంట్రాక్ట్ కార్మికులకు రూ.30 వేల కనీస వేతనం తీర్మానం

-కేంద్ర ప్రభుత్వ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాల పిలుపు

భద్రాద్రి కొత్తగూడెం, క్రైమ్ డిసెంబర్ 21 :( తెలంగాణ పత్రిక)

బీహార్ రాష్ట్రం కేహల్గామ్‌లో డిసెంబర్ 20, 21 తేదీలలో నిర్వహించిన ఐఎఫ్టీయూ జాతీయ జనరల్ కౌన్సిల్ సమావేశాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి ప్రతినిధి బృందం హాజరైంది. ఈ సమావేశాల్లో ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షుడు కే. సారంగపాణి, జిల్లా కార్యదర్శి జె. సీతారామయ్య, రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఎన్. సంజీవ్, జిల్లా కోశాధికారి మల్లికార్జునరావు పాల్గొన్నారు. జాతీయ జనరల్ కౌన్సిల్‌లో సింగరేణి పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు నెలకు రూ.30,000 కనీస వేతనం అమలు చేయాలని, వారిని పర్మినెంట్ చేయాలని సమావేశంలో తీర్మానం చేశారు. దేశవ్యాప్తంగా సింగరేణి కార్మికుల సమస్యలపై ఉద్యమాలు చేపట్టాలని, జాతీయ జనరల్ కౌన్సిల్ ఇచ్చిన పిలుపులో భాగంగా పోరాటాలు నిర్వహిస్తామని ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ సమావేశాలకు దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల నుంచి సుమారు 250 మంది ప్రతినిధులు హాజరయ్యారు. రెండు రోజులపాటు నాలుగు లేబర్ కోడ్లు, నూతన కార్మిక చట్టాలు, చట్ట సవరణలపై చర్చ జరిగింది.




కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు, మేధావులతో కలిసి ఐక్య ఉద్యమాలు చేపట్టాలని సమావేశం పిలుపునిచ్చింది.

## పార్క్ అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్‌నగర్ డిసెంబర్ 21 ( తెలంగాణ పత్రిక):-

హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆదివారం ఆంధ్రాకేసరి నగర్‌లో కాలనీవాసులతో కలిసి పార్క్ అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కాలనీలో ఉన్న ప్రతి కుటుంబం ఆరోగ్యంగా,హరిత వాతావరణంలో జీవించేలా పార్క్‌లు కీలక పాత్ర పోషిస్తాయి అన్నారు.ఈ పార్క్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి పిల్లలు,మహిళలు,వృద్ధులు అందరూ సురక్షితంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదే విధంగా కాలనీవాసులు సూచించిన మరికొన్ని కాలనీ సమస్యలను కూడా పరిశీలించి,సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాం అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవి శంకర్,కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు సత్య మూర్తి,శ్రీనివాసులు,నర్సింహా,నీలాకాంటేశ్వరా రావు,క్రిష్ణ,బీజేపీ నాయకులు,కాలనీవాసులు స్థానిక యువకులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత కృత్రిమ కాళ్ల శిబిరం

ఆత్మకూర్: డిసెంబర్ 21, (తెలంగాణ పత్రిక):

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాంత వాసులు ప్రమాదంలో కాళ్లు కోల్పోయిన దివ్యాంగులకు ఉచిత కృత్రిమ కాళ్లు చేతులు అందించబడతాయని రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు ఓ ప్రకటనలో తెలిపారు. ఆలయ ఫౌండేషన్ మార్గదర్శిలు పరికిపండ్ల నరహరి ఐఎఎస్ ఆధ్వర్యంలో జైపూర్ టెక్నాలజీ తో ఈ నెల 27, 28, తేదీల్లో వరంగల్




కొత్తవాడలోని పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ ఎంవి కాలనీ లో నిర్వహించే ఉచిత కృత్రిమ కాళ్ల శిబిరంలో దివ్యాంగులకు ఉచితంగా అమర్చబడతాయని, అందుకోసం ముందుగా తమ యొక్క పాస్ ఫోటో, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, తో సహా 9490133650 గల నెంబర్ కు వాట్సాప్ ద్వారా పంపించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పరికిపండ్ల వేణు పేర్కొన్నారు.

# ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా జీహెచ్ఎంసీ విలీనాలు...

**-రాష్ట్రంలో దుష్టపాలన కొనసాగుతోంది : కెపి. వివేకానంద**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 21:**

నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని బండారి లేఔట్ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నిజాంపేట్ జీహెచ్ఎంసీ సర్కిల్ బిఆర్ఎస్ క్రియాశీల కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కెపి. వివేకానంద్ మాట్లాడుతూ, జీహెచ్ఎంసీ ఆదాయం పెంచుకోవాలనే నెపంతో శివారు మున్సిపాలిటీలను ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శించారు. రాష్ట్రంలో నేడు దుష్ట పరిపాలన కొనసాగుతోందని, ప్రజా వ్యతిరేక విధానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా కంటక ప్రభుత్వంగా మారిందన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విసుగు, అసహ్యం పెరిగిపోయిందని, దానికి నిదర్శనమే ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు సుమారు నాలుగు వేల స్థానాలు కట్టబెట్టారని పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపులపై ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి రాజ్యాంగం గురించి రాహుల్ గాంధీతో మాట్లాడుకోవాలంటూ వెకిలి నవ్వులు నవ్వడం ప్రజాస్వామ్యానికి అవమానమన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ కార్పొరేషన్‌తో పాటు అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి చేసిన ఘనత పూర్తిగా బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించేలా ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడాలని పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని, ఎన్నికలెప్పుడు వచ్చినా నిజాంపేట్ పరిధిలోని నాలుగు డివిజన్లలో గులాబీ జెండా ఎగిరేలా అందరూ సంసిద్ధంగా ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్రానికి బిఆర్ఎస్ పార్టీనే శ్రీరామ రక్షగా అభివర్ణించారు. రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో పార్టీ పదవులతో పాటు అనుబంధ సంఘాల పదవులను భర్తీ చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు జ్యోతి నర్సింహా రెడ్డి, బొర్రా దేవి చందు ముదిరాజ్, పెద్దిరెడ్డి సుజాత శ్రీను, కాసాని సుధాకర్, కాసాని శిరీష వీరేష్, రాఘవేంద్ర రావు, బాలాజీ నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, చంద్రగిరి జ్యోతి సతీష్, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కర్ల రాజేష్ మృతికి కారుకులైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి ని సస్పెండ్ చేయాలని డిమాండ్

**-కర్ల రాజేష్ బాడిని రీపోస్టుమార్టం చేయాలి**
**-దళితుల ప్రాణాలు అంటే విలువ లేదా నోరు ఇప్పని ఎమ్మెల్యే**
**-రెడ్డి కులస్తులు అంత కలిసి ఒక దళిత బిడ్డను పొట్టన పెట్టుకున్నారు**

**చిలుకూరు డిసెంబర్ 21: ( తెలంగాణ పత్రిక )**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ చిలుకూరు మండల అధ్యక్షుడు మల్లేపంగు సూరిబాబు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ, మరియు ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ.హుజూర్ నగర్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ బచ్చలకూరి ప్రసాద్ మాదిగలు మాట్లాడుతూ కర్ల రాజేష్ లాకప్ డెత్ కేసులో ప్రధాన నిందితుడు చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి మీద శాఖపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా కర్ల రాజేష్ పై చిత్రహింసలకు పాల్పడి ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసులందరి మీద హత్యా నేరం మోపాలి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి, వారిని సస్పెండ్ చేయాలి, విధుల నుంచి తొలగించాలని లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యచరణ జరుగుతుందని తెలిపారు,ఈ



కార్యక్రమం లో ఎం ఎస్ పి జిల్లా నాయకులు సిద్దెల శ్రీను, ఎం జె ఎఫ్ మండల అధ్యక్షులు కందుకూరి కృష్ణ మూర్తి, అమరారపు వెంకటి,గజ్జి ప్రశాంత్, కిన్నెరా చందు, వడ్డేపల్లి సిద్ధూ,ముదిగొండ యశ్వంత్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పేరుమార్పు ప్రజా వ్యతిరేకం

**-మోదీ ప్రభుత్వ నిర్ణయానికి కాంగ్రెస్ తీవ్ర నిరసన**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 21 :**

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజనగా మార్చాలనే నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఏఐసిసి, టీపీసీసీ ఆదేశాల మేరకు మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి శాంతియుత నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శులు నర్స రెడ్డి, భూపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ "గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించాలనే మహాత్మా గాంధీ ఆశయంతో ప్రారంభించిన ఉపాధి హామీ పథకానికి పేరు మార్చడం బీజేపీ ప్రభుత్వ రాజకీయ సంకుచితత్వానికి నిదర్శనమన్నారు. పేరు మార్పుపై కాకుండా కూలీల కనీస వేతనాలు పెంచడం, పని దినాలను 100 నుంచి 200కు పెంచడం, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలి" అని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ పేరును పథకం నుంచి తొలగించడం దేశ చరిత్రను మార్చే ప్రయత్నమని కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని, ఇటువంటి నిర్ణయాలను ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహ యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్. లక్ష్మీ, డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మా రెడ్డి, గడ్డం



రాజేందర్ రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, సిద్ధనోల్ల సంజీవ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, చిట్ల దివాకర్, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, కవలి గణేష్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, పండరి రావు, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, పేరిక శివ, గణేష్, ఎండి జకీర్, ఎండి లయక్, సంతోష్ ముదిరాజ్, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, ఆకుల హరి కిరణ్‌తో పాటు కాంగ్రెస్, మైనారిటీ, మహిళా, ఐఎన్ టీయూసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీరాముడి కృపతో రామాలయ నిర్మాణం నిర్విఘ్నంగా పూర్తి కావాలి

**-శిలా పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి. వివేకానంద**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 21:**

జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అయోధ్య నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న రామాలయం నిర్మాణంలో భాగంగా శిలా పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ "ఇంతటి దైవిక బృహత్కార్యాన్ని తమ భుజస్కంధాలపై నడిపిస్తున్న కమిటీ సభ్యులు అభినందనీయమన్నారు. శ్రీరామచంద్ర ప్రభు కృపకటాక్షాలతో రామాలయ నిర్మాణ పనులు ఎటువంటి ఆటంకాలు లేకుండా



వేగవంతంగా పూర్తికావాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, కాలనీ అధ్యక్షులు యేసు, కాలనీ సభ్యులు సోమ నర్సయ్య, ఉమేష్ సింగ్, హరీష్, సత్యనారాయణ, జ్ఞానేశ్వర్, మల్లేష్ గౌడ్, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు



పోలే శ్రీకాంత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, గుమ్మడి మధుసూదన్ రాజు, నదీమ్ రాయ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి, కాలే నాగేష్, మహిళా నాయకురాలు అరుణా రెడ్డి, నాయకులు కాలే గణేష్, ఆటో బలరాం, నల్ల ప్రసాద్, కుంట వేణు, బాలమల్లేష్, నారాయణ, వెంకటేష్ గౌడ్, గుబ్బల లక్ష్మీ నారాయణ, ఏవి. శేషాచారి, సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో రోడ్ల విస్తరణకు వెల్ఫేర్ అసోసియేషన్ల వినతి

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 21:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్‌ల సభ్యులు కెపి హెచ్ బి నుంచి గాజులరామారం వరకు 100 అడుగుల వెడల్పు రోడ్డు విస్తరణకు, శ్రీ వేణి ఎంక్లేవ్ నుంచి మెట్కాన్ గూడా మీదుగా సూరారం వరకు 60 అడుగుల వెడల్పు రోడ్డు విస్తరణకు సంబంధించి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ రెండు రోడ్లపై ప్రతిరోజూ సుమారు 20 డివిజన్లకు చెందిన వేలాది మంది ప్రజలు నిత్యం ప్రయాణిస్తున్నారని, రోడ్లు ఇరుకుగా ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా ఈ రోడ్లను వెంటనే విస్తరించాలని శ్రీశైలం గౌడ్ ని కోరారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజల సమస్యలను ఇంచార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి, త్వరలోనే రోడ్ల విస్తరణ పనులకు మంజూరు లభించేలా అవసరమైన చర్యలు తీసుకుంటానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోడీ ఎలగెన్స్, సుప్రియ ప్రైడ్, మోడీ స్ప్లెండర్, కోలన్ ఎస్టేట్స్, దేవ భూమి నగర్, మోక్షిత్ వన్ & టూ కాలనీలు, సంస్కృతి ఎంక్లేవ్, శ్రీ వేణి ఎంక్లేవ్, మెట్కన్ గూడా తదితర ప్రాంతాల వెల్ఫేర్ అసోసియేషన్‌ల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## భిక్కనూరు మండల ఫోటో & వీడియో యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఏన్నికల విజేతలకు సన్మానం



**భిక్కనూరు, డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**

భిక్కనూరు మండల కేంద్రంలో గల భిక్కనూరు ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఏన్నికల్లో వార్డు సభ్యులుగా పెద్దమల్లారెడ్డి గ్రామం నుండి వడ్ల శ్రీనివాస్ చారి వార్డ్ నెంబర్ గా విజయం సాధించారు, బస్వాపూర్ గ్రామం నుండి మిద్దె దివ్య లోకేష్ గెలుపొందారు వారిని యూనియన్ తరపున ఘనంగా సన్మానించారు, ఈ క్రమంలో మండల అధ్యక్షుడు ఎండి,సమీర్, ప్రధాన కార్యదర్శి రామగళ్ళబాబు, శ్రావణ్, భిక్షపతి, రాజేందర్, నర్సింలు, లింబాద్రి, నవీన్, కార్తీక్,, వంశీ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నాం

**-బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...**





**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 21:**

గాజులరామారం డివిజన్ గాజుల రామారం లో 47.00 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్ పనులకు బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మౌలిక సదుపాయాల అభివృద్దే ప్రభుత్వ ప్రాధాన్యత అని, బస్తీలు, కాలనీల్లో రహదారుల అభివృద్ధి ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన జీవనం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నామని, రాబోయే రోజుల్లో గాజులరామారం డివిజన్‌ను మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, ఇమ్రాన్ బేగ్, మూసా ఖాన్, బోయిని మహేష్, చెట్ల వెంకటేష్, సుంకరి చందు, గోవర్ధన్ రెడ్డి, నాగేష్, దూలప్ప, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, రాములు గౌడ్, హమీద్, ప్రసాద్, జునైద్, శ్రవణ్, గౌస్, అఖిల్, విజయ్ కుమార్, కాలనీ వాసులు శ్రీశైలం, విజయ్ కుమార్, జ్ఞానేశ్వర్, కిరణ్, జగన్, వెంకటస్వామి, రవి, కృష్ణ, గిరి, జీతయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో పెద్ద గౌరారం గ్రామానికి 33/11 కేవీ సబ్ స్టేషన్ మంజూరు

**-3.07 కోట్లు విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం**
**-ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు**



**కామారెడ్డి, డిసెంబర్ 21, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి నియోజకవర్గం, గాంధారి మండలం, పెద్ద గౌరారం గ్రామ ప్రజల దీర్ఘకాలిక విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి నిరంతర కృషి ఫలితంగా పెద్ద గౌరారం గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు రూ.3 కోట్ల 7 లక్షల 11 వేల నిధులు మంజూరు అయ్యాయి. గ్రామ ప్రజల సమస్యను తన సమస్యగా భావించి ప్రభుత్వ స్థాయిలో ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రయత్నాలతో ఈ కీలక మౌలిక సదుపాయం సాధ్యమైంది. ఈ సబ్ స్టేషన్ ద్వారా వ్యవసాయానికి, గృహ వినియోగానికి, పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందనుంది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మదన్ మోహన్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా మదన్ మోహన్ పై విశ్వాసం వ్యక్తం చేశారు.

## ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

**దేవరుప్పుల, డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక):**





జనగామ జిల్లా ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల కార్యవర్గాన్ని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు కలిసి ఆదివారం ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా దేవరుప్పుల మండలంలోని కోల్కొండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గైని శంకరయ్య జిల్లా జనరల్ సెక్రెటరీగా, అదేవిధంగా మాదాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నల్ల లలిత జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తిలో పోస్టులు కేటాయించడం వల్ల తరగతికి ఒక ఉపాధ్యాయుడు లేక బోధనకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని దీనివల్ల విద్యార్థులు ఎంతో నష్టపోవాల్సి వస్తుందన్నారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు కాకుండా ప్రాథమిక పాఠశాలల పట్ల అవగాహన కలిగిన ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అప్పగించాలని కోరారు. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి శ్రీ బుర్ర రమేష్ హాజరయ్యారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్


# ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌ని కలిసిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు

కామారెడ్డి, డిసెంబర్ 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ సమర్థ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక గ్రామ పంచాయతీల్లో భారీ మెజారిటీతో గెలుపొందారు. మొత్తం నియోజకవర్గంలో సుమారు 85 శాతం గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం కొనసాగింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, వార్డ్ మెంబర్లఎమ్మెల్యే మదన్ మోహన్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గెలుపొందిన ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించి అభినందనలుతెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు నేడు ప్రజల తీర్పుతో గౌరవం దక్కడం ఎంతో సంతోషంగా ఉందనిఅన్నారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లుగా ప్రజాసేవ చేసే అవకాశం పొందడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, వార్డ్ మెంబర్లు మాట్లాడుతూ, ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో పార్టీ గెలుపు కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు నేడు గుర్తింపు, గౌరవం లభించిందనితెలిపారు. ఎమ్మెల్యే గారు కార్యకర్తలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ మా అందరిని సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లుగా గెలుపు కొరకు కృషి చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ చొరవతో చేపట్టిన అభివృద్ధి పనులు, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతమ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ఎమ్మెల్యే గారి నాయకత్వంలో కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు.

# నూతన సర్పంచ్ ల ఆత్మీయ సమ్మేళనం సన్మాన కార్యక్రమం కరపత్రం ఆవిష్కరణ

-ఏ ఎస్ ఆర్ వృక్షం ఇన్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో సన్మానం

మునగాల : డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక)



మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఇటీవల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో గెలిచిన సర్పంచ్ ల రాష్ట్రస్థాయి లో ఆత్మీయ సమ్మేళనం సన్మానం కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా నరసింహపురం గ్రామపంచాయతీ సర్పంచి గా విజయం సాధించిన వేమూరి సత్యనారాయణ, మరియు చింతలపాలెం మండలం వజినేపల్లి సర్పంచ్ కొండపల్లి సుందర్రావు లను, తెలంగాణ రాష్ట్ర స్థానిక మాజీ ప్రజా ప్రతినిధుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడి శంకర్ ఆధ్వర్యంలో వారిని సన్మానించడం జరిగింది. ఫిబ్రవరి 2, 2026 వ సంవత్సరంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఏఎస్ఆర్ వృక్షం ఇన్రా డెవలపర్స్ చైర్మన్ మహిళా విభాగం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు ఆవుల నాగలక్ష్మి సైదేశ్వర్ రావు ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు మేడి శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ వృక్షం డెవలపర్ చైర్మన్ ఆవుల సైదేశ్వరరావు, వజినేపల్లి ఉప సర్పంచ్ రామిశెట్టి హరీష్, కిన్నెర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండసర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ను సన్మానించిన పత్రిక విలేకరులు



కామారెడ్డి, డిసెంబర్ 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ పద్మశాలి సంఘం మార్కండేయ మందిరంలో నూతన సర్పంచ్ ఐరేని నరసయ్య, ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, వార్డు సభ్యులకు పద్మశాలి విలేకరుల తరపున ఆదివారం సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో సర్పంచ్ ఐరేనీ నరసయ్య, ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్ వార్డు సభ్యులు పాలకుర్తి శేఖర్, ఐరేనీ లతా రాజేందర్, బత్తిని సునీత సిద్ధ రాములు, బీసూ సతీష్, పద్మశాలి పత్రిక విలేకరులు బీసు సంతోష్ కుమార్, బండారు శంకర్, గాలికిషన్ , బొమ్మెర బాలయ్య లు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత

-గొప్ప మనసు చాటుకున్న మేకల బాలకృష్ణారెడ్డి

యాచారం డిసెంబర్ 21( తెలంగాణ పత్రిక):-



నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి బిజెపి యువ నాయకులు మేకల బాలకృష్ణారెడ్డి తన గొప్ప మనసును చాటుకున్నారు. యాచారం మండలం,మొండి గౌరెల్లి గ్రామానికి చెందిన తాండ్ర శివకుమార్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి యువ నాయకులు మేకల బాలకృష్ణారెడ్డి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ తాండ్ర శివకుమార్ కుటుంబానికి సహాయం చేయడం తన సామాజిక బాధ్యతలో భాగమని, ఇలాంటి సహాయ కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొండి గౌరెల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇతర రాష్ట్రాల్లో నకిలీ నోట్ల ముఠా మూలాలు

కామారెడ్డి ,డిసెంబర్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణతో పాటు పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాల్లో ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించి మొత్తం 13 మంది నిందితులను అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఇప్పటికే మధ్యప్రదేశ్కు చెందిన లఖన్ కుమార్ దూబే, యూపీకి చెందిన సత్యదేవ్ యాదవ్, పశ్చిమ బెంగాల్కు చెందిన సౌరవ్దే, దివాకర్ చౌదరి అలియాస్ బ్రిజేష్ కుమార్ గుప్తా, హరి నారాయణ భగత్ అలియాస్ సంజయ్, ఇబ్బుల్ రషీద్ అనే ఆరుగురు నిందితులపై పోలీసులు యాక్ట్ నమోదు చేసి ఉత్తర్వుల కాపీలను నిందితులకు అందజేశారు.

**తాజాగా మరో ఇద్దరికి ఉత్తర్వులు**

ముఠాలోని ఛత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన మనహరన్ లహరి, నందలాల్ జాంగ్దేలపై నమోదైన పీడీ యాక్టు ఉత్తర్వులను నిజామాబాద్ జైలులో నిందితులకు పట్టణ సీఐ నరహరి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ.. నకిలీ కరెన్సీ చలామణి ద్వారా ప్రజల్లో భయం, ఆర్థిక అస్థిరత సృష్టించే వారిని అరికట్టడంలో పీడీయాక్ట్ కీలకమైన చట్టమన్నారు. ఈ ఉత్తర్వుల ప్రకారం నిందితులు ఒక ఏడాది వరకు బెయిల్ లేకుండా జైల్లోనే నిర్బంధంలో ఉండనున్నారని తెలిపారు. నకిలీ కరెన్సీ నేరాలను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు



జిల్లా పోలీసులు ఉక్కుపాదంతో వ్యవహరిస్తున్నారని, ఇటువంటి తీవ్రమైన ఆర్థిక నేరాలపై ఎటువంటి సడలింపు ఉండదని ఎస్పీ రాజేష్ చంద్ర స్పష్టం చేశారు.

# పంచాయితీ భవనమే లేదు ప్రమాణ స్వీకారం చేసేది ఎక్కడ?

నార్సింగి డిసెంబర్ 21 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని శంకాపూర్ తండా లో రెండో విడత సర్పంచ్ ఎన్నికలలో భాగంగా గెలుపొందినటువంటి నూతనంగా సర్పంచ్, వార్డు సభ్యులకు గ్రామ పంచాయితీ భవనమే లేకుండా పోయింది. నూతన పాలకవర్గం ఏర్పడినప్పటికీ పంచాయతీ భవనం లేకపోవడంతో నేడు నిర్వహించనున్న పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఏ గ్రామంలో అయినా ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లి అక్కడ ఉన్నటువంటి అధికారులకు, పాలక వర్గానికి మొర పెట్టుకుంటారు. కానీ ఇక్కడ గ్రామ పంచాయతీ కార్యాలయమే ఓ సమస్యగా మారింది ఎక్కడికి వెళ్లి మా సమస్య చెప్పుకోవాలని తండా ప్రజలు అనుకుంటున్నారు. గత ఏడు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ కార్యాలయానికి సొంత భవనం లేనందున స్థానిక ప్రైమరీ స్కూల్ లో నిర్వహిస్తున్నారు. సోమవారం జరిగే ప్రమాణ స్వీకారాన్ని స్కూల్ పిల్లలు ఉండగా ప్రమాణ స్వీకారం ఎక్కడ జరుపుతారని ప్రజలు గుసగుసలాడుతున్నారు. గతంలో ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం కారణంగా ప్రైమరీ స్కూళ్లు లో చిన్న ఇరుకు గదుల్లో నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. కనీసం సర్పంచ్, సిబ్బంది, కార్యదర్శులు కూడా కూర్చునేందుకు సరైన స్థలం లేదు. 06 మంది వార్డు సభ్యులు ఉన్న పంచాయతీలో పాలకవర్గం సమావేశం నిర్వహించే పరిస్థితి కూడా లేదు. ఇక పాలకవర్గం




ఏదైనా సమావేశం నిర్వహించాల్సి వస్తే చెట్ల కింద నిర్వహించాల్సి వస్తుందిని తండా ప్రజలు అంటున్నారు. ఇప్పుడు గెలిచినటువంటి సర్పంచ్ మాట ఇచ్చిన ప్రకారంగా నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని నిర్మాణం చేసేలా ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని తండా ప్రజలు కోరుతున్నారు.

# నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు వార్డు సభ్యులను సన్మానించిన ఆదర్శ యువజన సంఘం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 21



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆదర్శ మున్నూరు కాపు యువజన సంఘం అధ్యక్షులు అక్క పెల్లి బాలయ్య ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఆదర్శ మున్నూరు కాపు సంఘ భవనంలో ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు వార్డు సభ్యులు చిలుక ప్రశాంత్ నేతి కుంట వరలక్ష్మి యాదగిరి అక్కపెల్లి శిరీష నాగరాజు అక్క పెల్లి లత బాలయ్య లను శాలువాలతో ఘనంగా సన్మానించారు అనంతరం నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తమకు సహాయ సహకారాలు యువజన సభ్యులు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దేశెట్టి రాజశేఖర్ కోశాధికారి చిట్టంపల్లి రాజు ప్రచార కార్యదర్శి మేళ్ల శ్రావణ్ గౌరవ సభ్యులు సిరిపురం అంజయ్య పల్లె రాజు పల్లె శ్రీనివాస్ సభ్యులు అక్కపల్లి నాగరాజు జిల్లెల్ల మహేందర్ చిట్టంపల్లి బిక్షపతి పటేల్ గడ్డం బాలచందర్ గంద్యడపు రాజు పల్లె అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# దోమకొండలో జరిగే ప్రమాణ స్వీకారం విజయవంతం చేయాలి

-మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనంతరెడ్డి

కామారెడ్డి ,డిసెంబర్ 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలో డిసెంబర్ 22న సోమవారంనూతనంగా గెలిచిన దోమకొండ సర్పంచ్ ఐరేని నరసన్న వార్డ్ మెంబర్స్ పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవం కలదు కావున ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ ఆదేశానుసారంముఖ్య అతిథులుగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు ఇలియాజ్ భాయ్ తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థకార్పొరేషన్ చైర్మన్ మాజీ ప్రభుత్వ విప్ ఇరవత్ అనిల్ ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారు కావున దోమకొండ మండల నాయకులు పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు మరియు దోమకొండ ప్రజలు ఇట్టి కార్యక్రమానికి ఉదయం 11 గంటలకు దోమకొండ గ్రామపంచాయతీ నందు హాజరు కావలసిందిగా మరియు ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలో పర్యావరణ అంశాల పై అవగాహన

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం : పాఠశాల విద్యాశాఖ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో జిల్లా విద్య వైజ్ఞానిక ప్రదర్శనను ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్ బల్లేపల్లి ఖమ్మంలో శని,ఆదివారాలలో ఘనంగా నిర్వహించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శన లో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, నాబార్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న పర్యావరణ స్టాలును ఏర్పాటు చేసి ప్రభుత్వ, ప్రైవేట్ విద్యార్థిని, విద్యార్థులకు మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు పర్యావరణ అంశాల గురించి అవగాహన కల్పించి గాలి, నీరు, భూమి కలుషితం




కాకుండా ప్లాస్టిక్ నివారణ లో భాగస్వామ్యం కావాలని భవిష్యత్తురాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకరయ్య అన్నారు.




# పీవీ సేవలు దేశానికి చిరస్థాయిగా నిలుస్తాయి.. ప్రణవ్..

- అట్టహాసంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహావిష్కరణ.
- భవిష్యత్ తరాలకు మార్గదర్శి.
- పీవీ జిల్లాకు నా వంతు కృషి చేస్తా..

హుజురాబాద్ డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక)

భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చరిత్ర భావి తరాలకు స్ఫూర్తిదాయకమని,దేశం కష్టకాలంలో ఉన్నప్పుడు వారు చూపెట్టిన సంస్కరణలు దేశానికి మార్గదర్శమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ లో పీవీ విగ్రహావిష్కరణకు ఆయన హాజరయ్యారు. అనంతరం



ప్రణవ్ మాట్లాడుతూ మా కుటుంబానికి అత్యంత దగ్గరి వ్యక్తి పీవీ అని,దేశ ఆర్థిక వ్యవస్థలో నూతన సంస్కరలను తీసుకొచ్చారని,విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ నవోదయ పాఠశాలలను స్థాపించి అనేక పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారని



అలాంటి మహా నాయకుడి గురించి మాట్లాడే అవకాశం నాకు రావడం గొప్ప అనుభూతిగా ఉందని అన్నారు. గత కొన్నేళ్లుగా ఈ ప్రాంతం వారు హుజురాబాద్ ను పీవీ జిల్లాగా చేయాలని కోరారని,నా వంతుగా పునర్విభజన జరిగే కార్యక్రమంలో పీవీ జిల్లాకు కృషి చేస్తాననీ తెలిపారు.

# నిబంధనలు పాటించని ఇసుక క్వారీలపై చర్యలు తీసుకోవాలి

**-తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం డిమాండ్.**

వెంకటాపురం (తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 21

వెంకటాపురం మండల కేంద్రంలో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం మండల కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం మండల అధ్యక్షులు తాటి లక్ష్మణరావు మాట్లాడుతూ వెంకటాపురం మండలంలో ఒంటి చింతల, అబ్బాయి గూడెం, వీరభద్రవరం గ్రామాలకు గిరిజన సొసైటీలకు ఇసుక క్వారీలు మంజూరైనాయి రేసింగ్ కాంట్రాక్టర్లు పీసా చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా గ్రావెల్ ను తరలిస్తున్నారు. గిరిజన సొసైటీ ఇసుక క్వారీల్లో నిబంధనలు పాటించకుండా భారీ యంత్రాలను పెట్టి టిప్పర్ల ద్వారా ఇసుకను పట్టపగలే రోడ్డు మీదకి డంపింగ్ చేస్తున్నారని ఆయన అన్నారు ఈ విధంగా చేయడం వలన స్థానిక గిరిజనులకు ఉపాధి కల్పించే ప్రభుత్వ లక్ష్యం దెబ్బతింటుందని గిరిజన సహకార సొసైటీ సంఘాలు ఏర్పాటు చేసి ఉపయోగం లేదని ఆయన అన్నారు. ఇసుక క్వారీల్లో నిబంధనలు ఉల్లంఘించి అక్రమాలు జరుగుతున్న సంబంధిత టిఎస్ఎండిసి పిఓ కానీ రెవెన్యూ అధికారులు కానీ స్పందించకపోవడం హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు టి ఎస్ ఎం డి సి. పి ఓ అండదండలతోటే రేసింగ్ కాంట్రాక్టర్లు రెచ్చిపోతున్నారని ఆయన విమర్శించారు సంబంధిత



క్వారీలపై విచారణ జరిపి నిబంధనలు పాటించని ఇసుక క్వారీలను రద్దు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ కోరారు ఈ సమావేశంలో ఉండం రామచంద్ర ప్రసాద్ పూనెం పవన్ కుమార్ తెల్లం చంద్ చింత ప్రశాంత్ మడకం మహేష్ తాటి శ్రీనాథ్ పాయం గోవర్ధన్ వాసం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ బుకింగ్ వద్దు సోసైటి,డీలర్ల ద్వారా యూరియా సరఫరా చేయాలి

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము.**

హుజురాబాద్ డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక)

రబీ సీజన్ డిసెంబర్ 20 తేదీ నుంచి స్మార్ట్ ఫోన్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు యూరియా సరఫరా చేయాలనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆలోచన రైతాంగానికి ఎలాంటి ఉపయోగం లేదని ప్రభుత్వం తక్షణమే ఈ ఆలోచనను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఆదివారం రోజు ఇల్లంతకుంట మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాము మాట్లాడుతూ, రైతులకు ఇబ్బందికరంగా యూరియా బుకింగ్ యాప్ వెంటనే రద్దు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ యాప్ ద్వారా చదువు రాని రైతులు,స్మార్ట్ ఫోన్లు ఉపయోగించే అవగాహన లేని రైతులు యూరియా పోందడం కష్టం అవుతుంది అని అన్నారు, పంటలకు యూరియా అవసరమైన అప్పుడు రైతులు స్మార్ట్ ఫోన్లు ద్వారా యూరియా బుక్ చేస్తే వారం, పది రోజుల తర్వాత సరఫరా అయి పంటలు దెబ్బతినే అవకాశం ఉంటుంది అని అన్నారు. గతం లో లాగా సోసైటి లు, డీలర్లు ద్వారా యూరియా సరఫరా చేయాలని కోరారు, రైతు ప్రభుత్వమని చెప్పుకునే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ యాప్ ద్వారా రైతాంగాన్ని విస్మరించడానికి దీనిని తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. పాత పద్ధతిలో యూరియా సరఫరా చేయాలని కోరారు. లేనియెడల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున



ఆందోళన పోరాటాన్ని ఉధృతంచేస్తామని హెచ్చరించారు.

# అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మాక్ డ్రిల్

**-ఈ నెల 22 న అరబిందో ఫార్మా కంపెనీ యూనిట్ వన్ లో పారిశ్రామిక ప్రమాదాలపై మాక్ డ్రిల్**

**- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

సంగారెడ్డిడిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

పారిశ్రామిక ప్రమాదాలపై హత్నూర మండలం బోరపట్ల వద్ద గల అరబిందో ఫార్మా లిమిటెడ్ యూనిట్ వన్ లో ఈ నెల 22 న మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. పారిశ్రామిక ప్రమాదాలు సంభవించిన సమయంలో చేపట్టాల్సిన తక్షణ చర్యలపై అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయి సన్నద్ధతతో ఉండాలనే ఉద్దేశంతో ఈ నెల 22న సాయంత్రం 5:00 గంటలకు సంగారెడ్డి జిల్లా పరిధిలోని అరబిందో ఫార్మా కంపెనీ యూనిట్ వన్ ప్రాంగణంలో ప్రయోగాత్మకంగా మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ మాక్ ఎక్సర్ సైజ్ జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ (చీణమీూ) సహకారంతో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరిశ్రమల్లో ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, శాఖల మధ్య సమన్వయం, సహాయక చర్యల వేగం, లోపాలు, వ్యవస్థల సామర్థ్యం, సమన్వయం వంటి అంశాలను పరిశీలించడమే ఈ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశ మని అన్నారు. మాక్ డ్రిల్‌లో ప్రమాదం సంభవించి నప్పుడు చేపట్టే చర్యలు, ఉద్యోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, గాయపడిన వారికి ప్రాథమిక వైద్యం అందించడం, అగ్నిమాపక చర్యలు, అంబులెన్స్ సేవలు, పోలీస్ భద్రత, రెవెన్యూ మరియు వైద్య శాఖల సమన్వయంతో చేపట్టే



సహాయక చర్యలను ప్రత్యక్షంగా ప్రదర్శించనున్నట్లు తెలిపారు. మాక్ డ్రిల్‌లో అగ్నిమాపక శాఖ, పోలీస్ , వైద్య , రెవెన్యూ, పరిశ్రమలు, తదితర శాఖలతో పాటు అరబిందో ఫార్మా యాజమాన్యం, ఉద్యోగులు పాల్గొంటారని పేర్కొన్నారు.

# తెలంగాణ గడ్డపై కని విని ఎరుగని రీతిలో వైభవంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు విని ఎరుగని రీతిలో అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌కే పరిమితమని భావించిన అభిమాన గణం తెలంగాణలో కూడా విస్తృతంగా ఉందని ఈ వేడుకలు స్పష్టంగా నిరూపించాయి. హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, ఖమ్మం, వరంగల్, నల్గొండ, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఆదిలాబాద్ వంటి అనేక జిల్లాల్లో జగన్మోహన్ రెడ్డి అభిమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భారీ కార్యక్రమాలు నిర్వహించారు. వేలాది మంది యువకులు, మహిళలు పాల్గొన్న భారీ బైక్ ర్యాలీలు ప్రజల దృష్టిని ఆకర్షించాయి. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు, వృద్ధాశ్రమాలుఅనాథాశ్రమాల్లో భోజన వితరణ,



రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు వంటి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి “సేవే రాజకీయము” అనే జగన్మోహన్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా వేడుకలు నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో అమలైన సంక్షేమ పథకాలు, పేదల పట్ల చూపిన మానవీయ దృక్పథం, ప్రజలకు నేరుగా అందిన లబ్ధి కారణంగానే తెలంగాణలోనూ ఆయనకు ఇంతటి ఆదరణ, అభిమాన గణం ఏర్పడిందని అభిమానులు పేర్కొన్నారు. తెలంగాణ గడ్డపై జరిగిన ఈ జన్మదిన



వేడుకలు రాజకీయ పార్టీలకతీతంగా ప్రజల్లో ఆయనకు ఉన్న విశ్వాసాన్ని, అభిమానాన్ని చాటుతూ భవిష్యత్తులో కూడా ఆయన ప్రజా నాయకుడిగా నిలిచే శక్తిని స్పష్టంగా ప్రతిబింబించాయి. ఈ వేడుకలు జగన్మోహన్ రెడ్డి రాజకీయ ప్రస్థానంలో మరో మైలురాయిగా నిలిచాయని అభిమానులు అభిప్రాయపడ్డారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ కి చిన్ననాటి స్నేహితులు చిరు సన్మానం

**-పోరెడ్డి గూడెం సర్పంచ్ గా ఎన్నికైన జూలకంటి లలిత సైదిరెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన చిన్ననాటి స్నేహితులు**

మాడ్గులపల్లి/నల్గొండ/డిసెంబర్ 21:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలంలోని పోరెడ్డిగూడెం గ్రామానికి చెందిన జూలకంటి లలితా సైదిరెడ్డి రెండో విడత జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో అయొక్క గ్రామ ప్రజలు వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వారిని ఆదివారం రోజు కె.ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ గురప్పగూడెం నందు అతని చిన్ననాటి స్నేహితులు కుల మత రాజకీయాలకు అతీతంగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సర్పంచిగా ఎన్నుకోబడ్డ నేపథ్యంలో అతని క్లాస్ మెంట్స్ ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు కలిసి చదువుకున్నటువంటి మిత్రులు అతనిని



శాలువా కప్పి మెమొంటో ఇచ్చి ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ వారికి ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు మా చిన్ననాటి స్నేహితుడు మంచి రాజకీయాలల్లో మంచి నాయకుడు సర్పంచ్ కావడం చాలా సంతోషంగా ఉందని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాజకీయాలలో అతని గ్రామపంచాయతీలో ప్రతి ఒక్క పేద వారికి సహాయ సహకారాలు అందిస్తూ వారికి ఏ ఆపద వచ్చిన అండదండగా ఉంటూ వారి గ్రామ ప్రజలకు మంచి పరిపాలన అందివ్వాలి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వారు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి, సైదిరెడ్డి, గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, అచ్చిరెడ్డి, సైదులు, జానయ్య, నగేష్, మట్టారెడ్డి నరేందర్ రెడ్డి, నారాయణమ్మ, వాహిదూనిషా బేగం, కవిత, మాలతీ, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య జ్ఞాపకాలతో ఉత్సాహంగా స్వర్ణోత్సవ వేడుక

**-47 ఏళ్ల తర్వాత మళ్లీ ఒక్కటైన సహపాఠులు**



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా డిసెంబర్ 21:

పెబ్బేరు జడ్పీహెచ్ఎస్ 197778 పదో తరగతి పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాలు అంబరాన్నంటాయి. 47 ఏళ్ల తరవాత తమ క్లాసులోని పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక సాయిరాం పంక్షన్ హాల్లో కలుసుకున్నారు. తమకు విద్యా బుద్దులు నేర్పిన గురువులకు గురు భక్తితో శాలువా, పూల మాలలతో ఘనంగా సత్కరించి పాదాభివందనం చేశారు. తమ బాల్యాన్ని నెమరేసుకున్నారు. చిన్నతనం వారు చేసి క్లాసు రూములో చేసిన అల్లరి, పంతులు, టీచరమ్మలతో తిన్న బెత్తం దెబ్బలను గుర్తు చేసుకొని మురిసిపోయారు. 47 ఏళ్లుగా ఎవరికివారే ఉన్న అందరిని ఒకతాటి పైకి చేర్చేదుకు కొంతం నరేందర్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి కృషి చేశారు. క్లాసులో ఉన్న 40 మంది విద్యార్థులను ఒక చోట చేర్చి స్వర్ణోత్సవాలను విజయవంతం చేశారు. పట్టణానికి చెందిన ప్రముఖులైన కృష్ణకుమార్ రెడ్డి, జంబులాచారి, షబ్బీర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో గురువులు రామి రెడ్డి, హనుమంత్ రెడ్డి, రాఘవా చారి, విమల టీచర్, విద్యార్థులు అఫ్సర్, శ్రీనివాసులు శెట్టి, బాలయ్య, కుతుబుద్దీన్, సుధాకర్ రెడ్డి, కృష్ణయ్య, హేమ సుందర్ రెడ్డి, సర్వేశ్వర్ గౌడ్, అశోక్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, రఘువర్ధన్, హైమావతి, సరళ, సత్యా రెడ్డిచెన్నమ్మ, కృష్ణా రెడ్డి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు ఓటములను పక్కనపెట్టి ఐక్యతతో ముందుకు సాగాలి

**-సన్మాన సభలో దిశా నిర్దేశం చేసిన బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 21



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో పోటీ చేసి గెలిచిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో పాటు పోటీ చేసిన వారందరిని మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సమావేశానికి మండల ఇంచార్జ్ ఆడెపు రవీందర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ భారత దేశ ఐక్యమత్యమును గురించి వివరించి పార్టీ లైన్లో పనిచేసిన వారికి గుర్తింపు లభిస్తుందని నాయకులకు దిశా నిర్దేశం చేశారు మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తిని ఐక్యతను కొనసాగిస్తూ రానున్న ఎంపిటిసి జడ్పీటిసి ఎన్నికలలో కలిసికట్టుగా పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు కంకణ బద్ధులై కృషి చేయాలని పిలిపించారు ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు ముస్తఫానగర్ బండ సుకన్య దేవయ్య నాగంపేట రాజిరెడ్డి పొన్నాలపల్లి పొన్నాల మహేష్ కొత్తపల్లి ఉప సర్పంచ్ ప్రియాంక శ్రావణ్ యాదవ్ వార్డు మెంబర్లు గంభీరావుపేట దేవసాని కృష్ణ ముస్తఫా నగర్ కృష్ణ కాంత్ , దివ్య గోరింటాల ప్రత్యూష మహేందర్ కొమ్మిరిశెట్టి రాజు భాషవేణి ఉమా సత్యనారాయణ గజ సింగవరం సంతోష్ చారి మల్లుపల్లి రేవతి పరశురాములు సముద్రా లింగాపూర్ మహేష్ యాదవ్ నాగపేట రంగు దేవరాజు దండు పరశురాములు కోల మల్లేశం పొన్నలపల్లి భవిష్య నరేష్ ముచ్చర్ల రాకేష్ నవీన్ కృష్ణ తిరుపతి కొత్తపల్లి మధు సంతోషి శ్రీనివాస్ బాలమణి గోపాల్, రాజుపేట ముడికే దేవవ్వ నర్మల ఓరుగంటి నర్సింలు నాయకులు మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వజిత్ హుస్సేన్ పత్తి స్వామి రాజిరెడ్డి కిషన్ రావు లక్ష్మణ్ ఎలేందర్ మోహన్ బిద్ది నర్సింలు డాక్టర్ సత్యనారాయణ రవీందర్ చంద్రం యాదవ్ పర్స తిరుపతి స్వామి నర్సింలు భాస్కర్ నాయక్ అంజన్ రావు రాజు నవీన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## విట్టోలి సర్పంచ్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

ముథోల్:డిసెంబర్21(తెలంగాణ పత్రిక)



భైంసా పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణరావు పటేల్ ను పార్టీ కార్యాలయంలో విట్టోలి సర్పంచ్ రుచిత దిగంబర్ మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. దీంతో మాజీ ఎమ్మెల్యే సర్పంచ్ ను శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి చేస్తున్న కృషికి ప్రజలు మద్దతు తెలిపారన్నారు.సీఎం రేవంత్ రెడ్డి, ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరడం జరుగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ , ప్రేమ్ నాథ్ రెడ్డి, అజిత్ తో పాటు తదితరులు ఉన్నారు.

# సంగారెడ్డి సర్పంచి భర్తపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

సంగారెడ్డి డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...



వికారాబాద్ జిల్లా కోటిపల్లి సర్పంచ్ భర్త సంగయ్య స్వామి పై జరిగిన దాడిని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ ప్రభు గౌడ్ ఖండించారు మల్కాపూర్ లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలపై జరుగుతున్న దాడులను పోలీసులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ప్రభు గౌడ్ డిమాండ్ చేశారు. బీసీలకు ఇస్తామన్న రిజర్వేషన్లు కూడా ఇవ్వడం లేదని కాంగ్రెస్ చేస్తున్నటువంటి పనులను వ్యతిరేకంగా బీసీలు వ్యతిరేకించి విషయంగా భావిస్తున్నారు ఇలాంటి అప్పుడు తప్పుడు కేసులతో గెలిచినటువంటి సర్పంచుల మీద పోలీసులచే త అరెస్టులు చేపిస్తున్నారని మరియు దాడులు చేసి సర్పంచులను భయం గుప్పెట్లో పెడుతున్నారని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇలాంటి సంఘటనలు బీసీల భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తోంది బీసీలందరూ ఏకమైతేనే ఇలాంటి ఘటనలు జరగకుండా ఉంటాయని ఆయన తెలియజేశారు.

# వీణవంక లో ఘనంగా సాగిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బర్త్డే వేడుకలు

-గ్రామ గ్రామాన ఘనంగా సాగిన బర్త్డే వేడుకలు..



వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 21 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం కేంద్రంలో ఆదివారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరుపుకున్నారు. వీణవంక బస్టాండ్ లో భారీ ఫ్లెక్సీ ఏర్పాటుచేసి, భారీ కేక్ కట్ చేస్తూ, నూతన సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యువ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అభిమానులు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ, టపాసులు పేలుస్తూ, జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. హుజురాబాద్ గడ్డ బీఆర్ఎస్ గడ్డ అని, కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తున్న పాడి కౌశిక్ రెడ్డి ఆరడుగుల బుల్లెట్ అని, ప్రజా సంక్షేమ ధ్యేయంగా, శాసనసభలో నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ, ఈనాటి యువకులకు ఆదర్శంగా నిలుస్తూ, హుజురాబాద్ నియోజకవర్గనికి లెజెండ్ గా నిలుస్తున్న రాజకీయ రాజకీయయువకిశోరం అని, వీణవంక బిడ్డ అతి పిన్న వయసులోనే ఎమ్మెల్యేగా గెలుపొంది, ప్రజాసేవ చేయడం , వీణవంక గ్రామ ప్రజల అదృష్టమని, రాబోవు రోజులలో మరెన్నో పదవులు చేపట్టి, పేద ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని, ఆకాంక్షిస్తూ, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నూతన సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యువ నేతలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# నేడే కొలువుదీరనున్న కొత్త పాలకవర్గం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 21



పంచాయతీ ఎన్నికలు ముగియడంతో కొత్తగా ఎన్నికైన పాలకవర్గాలు. నేడు ప్రమాణస్వీకారం చేయనున్నాయి గత రెండేళ్లుగా పాలకవర్గం లేక నిరాదరణకు గురైన గ్రామపంచాయతీ భవనాలకు మరమ్మతు, రంగులు వేసే పనులను శనివారం నుంచి పంచాయతీ కార్యదర్శులు చేపట్టారు మండలంలోనీ మొత్తం 22 గ్రామపంచాయతీల్లో మూడు గ్రామాలు దేశాయిపేట హిరాలాల్ తండా లక్ష్మీపూర్ ఏకగ్రీవం కాగా19 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు దీంతో నూతన సర్పంచులు ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు కొత్త పాలకవర్గాలు కొలువు దీరేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించక పోయినప్పటికీ గ్రామపంచాయతీల్లోని జనరల్ ఫండ్స్ ద్వారా భవనాలకు రంగులు వేయడం, కిటికీలు, తలుపులకు మరమ్మతు చేస్తున్నారు. విద్యుత్ లైట్లు, ఫ్యాన్లను ఫర్నిచర్ ను ఏర్పాటు చేస్తున్నారు.గ్రామపంచాయతీ భవనంలో సర్పంచ్ సీటుతో పాటు వార్డుసభ్యులకు కొత్తకుర్చీలు, ఏర్పాటుచేశారు.గత రెండు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలలో సర్పంచ్ లు లేకపోవ డంతో గ్రామాల్లో ఆ లోటు స్పష్టంగా తెలిసింది. అయితే గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయా అని గ్రామాలల్లో ప్రజా ప్రతినిధులు, ప్రజలు, రాజకీయ పార్టీ నాయకులు వేచి చూశారు. అయితే ఈ రెండు సంవత్సరాల ఎదురుచూపు తరువాత గ్రామాల్లో ప్రధానమైన ఓట్ల పండగకు తెరపడింది. నూతనంగా ఏర్పాటు అవుతున్న పాలకవర్గంపై గ్రామాలలో విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం, కాల్వలు, వ్యవసాయ బావులు, చెరువుల అభివృద్ధి లాంటి మౌలిక సదుపాయాల అంశాలపై దృష్టి సాధించాల్సి ఉంది. కొత్త సర్పంచులు, ఉపసర్పంచులు వార్డు సభ్యులు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా పనిచేయాలని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

# భిక్కనూరు విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

-మండల విద్యాధికారి రాజ గంగా రెడ్డి కృషి అమోఘం

భిక్కనూరు,డిసెంబర్ 21 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

భిక్కనూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు నేడు ప్రగతి పథంలో దూసుకుపోతున్నాయి. ఒకప్పుడు సాదాసీదాగా ఉన్న ప్రభుత్వ విద్యారంగం, ప్రస్తుత మండల విద్యాధికారి రాజ గంగా రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఊహించని మార్పులను సొంతం చేసుకుంది. ఆయన తీసుకుంటున్న ప్రత్యేక చొరవతో అటు ఉపాధ్యాయులు, ఇటు విద్యార్థిని విద్యార్థులలో నూతన ఉత్సాహం నెలకొంది.

-ఉపాధ్యాయులకు దిశానిర్దేశం - విద్యార్థులకు మెలకువలు

ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు రాజ గంగా రెడ్డి నిరంతరం అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నారు. ఆధునిక బోధనా పద్ధతులపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తూ, విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థమయ్యేలా చూస్తున్నారు. కేవలం ఉపాధ్యాయులకే పరిమితం కాకుండా, స్వయంగా పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి కావాల్సిన మెలకువలను నేర్పిస్తున్నారు. దీనివల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి, జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు.

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు

గత విద్యా సంవత్సరం వెలువడిన ఫలితాలే దీనికి నిదర్శనం. కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా భిక్కనూరు మండల ప్రభుత్వ పాఠశాలలు అత్యుత్తమ ఫలితాలను సాధించాయి. ప్రభుత్వ విద్యపై ప్రజల్లో నమ్మకం పెరగడానికి ఇది ప్రధాన కారణమైంది. "రాజ గంగా రెడ్డి గారు వచ్చిన తర్వాతే మా పిల్లల చదువుల్లో నాణ్యత పెరిగింది" అని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆకస్మిక తనిఖీలతో విద్యావ్యవస్థ

పాఠశాలల పనితీరును పర్యవేక్షించడంలో ఆయన కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఏటువంటి ముందస్తు



సమాచారం లేకుండా ఆకస్మిక తనిఖీలు చేస్తూ, ఉపాధ్యాయుల హాజరును, మధ్యాహ్న భోజన నాణ్యతను మరియు విద్యా ప్రమాణాలను నిశితంగా గమనిస్తున్నారు. ఏక్కడైనా లోపాలు కనిపిస్తే వెంటనే సరిదిద్దేలా చర్యలు తీసుకుంటూ, మండల విద్యావ్యవస్థను పూర్తిగా గాడిన పెట్టారు. మండల విద్యాశాఖలో ఆయన తీసుకొచ్చిన ఈ మార్పులు భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేకూరుస్తాయని విద్యావేత్తలు, ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# బాలాజీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

-రెవరెండ్ టీ రాజు
-బ్రదర్ వై సామెల్

జహీరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 21(తెలంగాణ పత్రిక )

జహీరాబాద్ పట్టణంలోని బాలాజీ హాస్పిటల్ లో శనివారం రాత్రి సెమి క్రిస్మస్ వెడుకలు ఘనంగా నిర్వహించారు(మార్కు సువార్త) 2:17 17 యేసు ఆ మాట వినిరోగులకే గాని ఆరోగ్యముగలవారికి వైద్యుడక్కరలేదు; నేను పాపులనే పిలువ వచ్చితినిగాని నీతిమంతులను పిలువరాలేదని వారితో చెప్పెను ఈ కార్యక్రమంలో బాలాజీ హాస్పిటల్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి రెవరెండ్ టి రాజు బ్రదర్ వై సామెల్ పాల్గొన్నారు






# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరసన

అన్నపురెడ్డిపల్లి । డిసెంబర్ 21, తెలంగాణ పత్రిక.

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఎం జి ఎన్ ఆర్ ఈ జి పేరు మార్పు ప్రయత్నాలకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా ఈ రోజు అన్నపురెడ్డిపల్లి గ్రామంలో మెయిన్ సెంటర్ వద్ద ఘనంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పర్సా వెంకట నాయకత్వం వహించారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు, గ్రామీణ పేదల హక్కులకు విరుద్ధమని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కోట్లాది పేదలకు జీవనాధారమని, దీనికి మహాత్మా గాంధీ పేరు ఉండటం చారిత్రక అవసరమని వారు స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వేముల రమణ గ, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు , దుబ్బాకుల రాము , మరకల లక్ష్మారెడ్డి , వీరబోయిన నాగేశ్వరరావు , వేముల నరేష్ బాబు పాల్గొన్నారు. అలాగే ఇటీవల ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, వార్డు మెంబర్లుతో పాటు మండలం వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నిరసనకు మద్దతు తెలిపారు.




కార్యక్రమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ నిరసన ద్వారా గ్రామీణ ప్రజల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

# రంగులతో ముస్తాబైన గ్రామపంచాయతీ కార్యాలయాలు

-నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం
-కొలువుదీరనున్న కొత్త పాలకవర్గం

కొడిమ్యాల, డిసెంబర్ 21 తెలంగాణ పత్రిక

గ్రామపంచాయతీ ఎన్నికలు ముగియడంతో కొత్తగా ఎన్నికైన పాలకవర్గాలు ఈ నెల 22వ తేదీ సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నాయి. గత రెండేళ్లుగా పాలకవర్గం లేకపోవడంతో నిరాదరణకు గురైన గ్రామపంచాయతీ భవనాలకు మరమ్మతులు చేపట్టి, రంగులు వేసే పనులను శనివారం నుంచి కార్యదర్శులు, సంబంధిత అధికారులు ప్రారంభించారు. కొడిమ్యాల మండలంలో మొత్తం 24 గ్రామపంచాయతీలు ఉన్నాయి.వీటిలో ఒక గ్రామపంచాయతీ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, మిగతా 23 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. దీంతో 24 మంది సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కొత్త పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు అందకపోయినా, గ్రామ పంచాయతీలలో ఉన్న జనరల్ ఫండ్స్ ద్వారా భవనాలకు రంగులు వేయడం, కిటికీలు తలుపులకు మరమ్మతులు చేస్తున్నారు. అలాగే విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, ఫర్నిచర్ ఏర్పాటు చేస్తున్నారు.గత రెండు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలలో సర్పంచులు లేకపోవడంతో గ్రామాల్లో ఆ లోటు స్పష్టంగా కనిపించింది. గ్రామపంచాయతీ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయా అని ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఎదురుచూశారు. రెండు సంవత్సరాల ఎదురుచూపుల తరువాత గ్రామాల్లో ఓట్ల పండుగ ముగిసింది. ఇప్పుడే ఏర్పడుతున్న కొత్త పాలకవర్గం గ్రామాల్లో విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం, కాలువలు, వ్యవసాయ బావులు, చెరువుల అభివృద్ధి వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.



కొత్త సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామపంచాయతీ సభ్యులు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# రైతుల ఆర్థిక ప్రగతే లక్ష్యంగా కరీంనగర్ "కిసాన్ గ్రామీణ మేళా"

- ప్రారంభకులుగా హర్యానా మాజీ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ, పి.సుగుణాకర్ రావు

కరీంనగర్ టౌన్,డిసెంబర్21(తెలంగాణ పత్రిక)

రైతులు,మహిళా సంఘాలు గ్రామీణ ప్రజల ఆర్థిక ప్రగతిని కాంక్షిస్తూ, 'కిసాన్ జాగరణ్' ఆధ్వర్యంలో కరీంనగర్ వేదికగా మరోసారి భారీ ఎత్తున"కిసాన్ గ్రామీణ మేళా"ను నిర్వహిస్తున్నట్లు కిసాన్ జాగరణ్ అధ్యక్షులు పి. సుగుణాకర్ రావు తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభిస్తారని ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 2022, 2023 సంవత్సరాల్లో నిర్వహించిన ప్రదర్శనలకు తెలంగాణలోనే అత్యధిక సంఖ్యలో రైతులు హాజరైన రికార్డు ఉందని, ఈసారి అంతకు మించి వినూత్న కార్యక్రమాలతో మేళాను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని హైటెక్స్ లేదా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగే ప్రదర్శనలకు దూరప్రాంత రైతులు వెళ్లలేకపోతున్నారని, అందుకే రైతు చెంతకే సాంకేతికతను తీసుకురావాలనే ఉద్దేశంతో కరీంనగర్‌ను వేదికగా ఎంచుకున్నట్లు తెలిపారు. మేళా విశేషాలు లాభదాయక ప్రత్యామ్నాయ పంటలు కేవలం వరి సాగుకే పరిమితం కాకుండా పామాయిల్, పాడి పరిశ్రమ,గొర్రెల పెంపకం వంటి మార్గాల ద్వారా ఎకరాకు కనీసం లక్ష రూపాయల ఆదాయం ఎలా పొందాలనే అంశంపై రైతులకు దిశానిర్దేశం చేయనున్నారు.నీరు నిలిచే పొలాల్లో మత్స్య సాగు ఎస్.ఆర్.ఎస్.పి కెనాల్ పరివాహక ప్రాంతాల్లో నీరు నిలిచిపోయి వరి పంట దెబ్బతింటున్న పొలాల్లో చేపలు మరియు రొయ్యల పెంపకం ద్వారా అధిక లాభాలు గడించే విధానాలను వివరిస్తారు.ఎఫ్‌పిఓ ల బలోపేతం చింతకుంట ఎఫ్‌పిఓ శంకరయ్య ఆధ్వర్యంలో రూ. 2 కోట్ల టర్నోవర్, కోనరావుపేట ఎఫ్‌పిఓ పురుషోత్తం రావు తేనెటీగల ప్రాజెక్ట్, బోయినపల్లి ఎఫ్‌పిఓ వేణుగోపాల్ రావు సాధిస్తున్న విజయాలను ఆదర్శంగా తీసుకుని ఇతర రైతులను చైతన్యపరచనున్నారు.నూతన సాంకేతికత యూరియా బుకింగ్ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త యాప్



వినియోగం, తక్కువ శ్రమతో ఎక్కువ లాభాలు తెచ్చే తేనెటీగల పెంపకం, గీత కార్మికుల కోసం చెట్లు ఎక్కే ఆధునిక పరికరాలపై అవగాహన కల్పిస్తారు. ఈ మేళాలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అనుభవజ్ఞులైన ప్రగతిశీల రైతులు పాల్గొని తమ అనుభవాలను పంచుకోనున్నారు. రైతులు, మహిళా సంఘాల సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో అనుమతి లేకుండా యాన్యువల్ డే

-నిబంధనల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

-వివాదానికి రాజకీయ వత్తాసు

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 21 తెలంగాణ పత్రిక





అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని బంధం కొమ్ము ప్రాంతంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో, ఎర్లీ బడ్జ్ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం స్థానిక ఎంఈఓ అనుమతి తీసుకోకుండానే యాన్యువల్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఈ ఘటనపై స్థానికులు, తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం ప్రజల ఆస్తి కాగా, సంబంధిత విద్యాశాఖ అధికారుల అనుమతి లేకుండా ప్రైవేట్ పాఠశాల కార్యక్రమాలు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి ఎర్లీ బడ్జ్ స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై స్పందించిన స్థానిక నాయకుడు బిక్షపతి మాట్లాడుతూ,"ప్రభుత్వ పాఠశాల ప్రాంగణాన్ని ఎంఈఓ అనుమతి లేకుండా వినియోగించడం పూర్తిగా తప్పు. విద్యాశాఖ అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. ఇదే సమయంలో ఈ వ్యవహారంలో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యానికి తాజా మాజీ ప్రజాప్రతినిధులు వత్తాసు పలికినట్లు సమాచారం. ప్రభుత్వ ఆస్తుల దుర్వినియోగంపై కఠినంగా వ్యవహరించాల్సిన సందర్భంలో రాజకీయ జోక్యం పెరుగుతోందని స్థానికులు విమర్శిస్తున్నారు. ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల స్పందన కోసం స్థానికులు ఎదురుచూస్తున్నారు.

# మండల స్థాయి గణిత పోటీలలో ప్రతిభ చాటిన చల్లూరు విద్యార్థులు..



వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 21 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని కోర్కాల్ ప్రభుత్వ పాఠశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల స్థాయి పాఠశాలల విద్యార్థులకు గణిత టాలెంట్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మోడల్ స్కూల్, కేజీబీవీ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. గణిత పోటీలలో చల్లూరు పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో ఈ విష్ణు, ద్వితీయ స్థానంలో ఎస్ హరిప్రియ , తృతీయ స్థానంలో సిహెచ్ అక్షిత లు నిలిచారు. రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ స్థానంలో కేజీబీవీకి చెందిన బి నవ్య శ్రీ, ద్వితీయ స్థానంలో కే అక్షర నిలిచారు. తృతీయ స్థానంలో మోడల్ స్కూల్ కు చెందిన బి నరసింహారెడ్డి నిలిచారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ప్రధానోపాధ్యాయులు, గణిత ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారతి నగర్‌లో సమృద్ధి డిజిటల్ మార్కెటింగ్ కార్యక్రమం

-ముఖ్య అతిథిగా కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 21 తెలంగాణ పత్రిక





భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజీ సొసైటీ కార్యాలయంలో డిజిటల్ మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమృద్ధి డిజిటల్ మార్కెటింగ్ కార్యక్రమానికి భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళల చేత తయారైన వివిధ ఉత్పత్తులను ఆమె పరిశీలించి, వారి కృషి, ప్రతిభను అభినందించారు. మహిళా సాధికారతకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, స్వయం ఉపాధి మార్గాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలపడాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అందించే పథకాలపై అవగాహన పెంచుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ మహిళా సంఘం ప్రెసిడెంట్ శ్రీమతి రమా శ్రీనివాస్, సెక్రటరీ శ్రీమతి సీతా లక్ష్మి, ట్రెజరర్ శ్రీమతి అనిత.ఎం, గ్రోత్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీమతి వాసంతి చందా, ట్రైనింగ్ ఆఫీసర్ శ్రీమతి సిరిగిరెడ్డి సుజితతో పాటు బీఆర్ఎస్ మహిళా నేతలు రాణి యాదవ్, శ్రీలత, స్వరూప, బేబీ, లక్ష్మి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# యోగ పై అవగాహన కార్యక్రమం



సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 21, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా స్థానిక సిరిసిల్ల కళాశాల మైదానంలో వాకర్స్ మరియు పుర ప్రముఖు లకు యోగ పై అవగాహన కల్పిస్తూ ధ్యానం వల్ల కలిగే లాభాలు ఆరోగ్యము ఆనందము ఆయుషు ఎలా పొంద వచ్చు నో వివరిస్తూ వారితో ధ్యానము చేయించడం జరిగింది అలాగే సిరిసిల్ల ఆయుష్ డిస్పెన్సరీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి ధ్యానం వల్ల కలిగే లాభాలు వివరిస్తూ ధ్యానం చేయించడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని ఆయుష్ రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల యునాని డిస్పెన్సరీ యోగా శిక్షకులు బొల్లాజీ శ్రీనివాస్ మరియు తిప్పర వేణి స్వప్న నిర్వహించారు ఇందులో రాజన్న సిరిసిల్ల జిల్లా డిపిఎం తిరుపతి పుర ప్రముఖులు క్రీడాకారులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారుద

# కొత్త సర్పంచులకు'నేడే గ్రామ పాలన'పగ్గాలు

-సమస్యలతో స్వాగతం పలకనున్న ద గ్రామపంచాయతీలు.

సంగారెడ్డి డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి




రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి ఈ మేరకు 22 సోమవారం కొత్త సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు బాధ్యతలు స్వీకరించనున్నారు. దీంతో డిసెంబర్ 22 నుంచి కొత్త సర్పంచ్ల చేతుల్లోకి గ్రామ పాలనా పగ్గాలు వెళ్లనున్నాయి. సర్పంచ్లతోపాటు వార్డ్ సభ్యులు కూడా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకోసం పంచాయతీరాజ్ శాఖ ఏర్పాట్లు సిద్ధం చేసింది. గెలిచిన అభ్యర్థులు ప్రమాణ పత్రంపై సంతకం చేసి బాధ్యతలను చేపడతారు. తమ బాధ్యత ఏమిటి అని చదువుకొని వారి యొక్క సంతకం పెట్టాలని సూచనలు. కొత్తగా వచ్చి సర్పంచులకు ఎన్నో సమస్యలతో స్వాగతం పలకనున్న గ్రామాలు. ప్రత్యేక అధికారుల పాలనలతో దిష్టివేసిన సమస్యలు గుదిబండగా మారిన పాత బకాయిలు ఏడాది వరకు మార్థికంగా పంచాయతీలు నడపడం కష్టమే గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అని మహాత్మా గాంధీ అన్నారు పల్లెలు అభివృద్ధి చెందుతేనే దేశాభివృద్ధి సాధ్యమని ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన పంచాయతీరాజ్ వ్యవస్థ గాడి తప్పింది. గత రెండేళ్లుగా ప్రత్యేక అధికారుల పానాలలో ఉండడంతో గ్రామంలో సమస్యలు తీసివేశాయి. పాత సర్పంచ్ల పదవి ముగిసిన అనంతరం పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్లాయి. ఈ సమయంలో అత్యవసర పనులకే ప్రాధాన్యత ఇచ్చి సమస్య ఆత్మక పనుల జోలికి వెళ్లలేదు. దీనితో గ్రామాల్లో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నచందంగా తయారయ్యాయి. అయితే కొత్తగా గెలిచిన ఈనెల 22న పదవి పగ్గాలు ఇచ్చే పట్టుకున్నారు కానీ గ్రామాల్లో మాత్రం కొత్త సర్పంచులకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి

**ఎస్ ఎఫ్ సి నిధుల బకాయిలు.**

గ్రామాల్లో పాత సర్పంచులు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులతో త్రాగునీటి పథకం మురుగు కాలువల నిర్మాణం పనులతో పాటు పలు మెయింటెనెన్స్ పనులు చేపట్టారు. అలాగే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో పలు నిర్మాణాలు చేపట్టారు. ముఖ్యంగా డంపు యాడు స్మశాన వాటికలు హరితహారం వంటి పనులకు సైతం శ్రీకారం చుట్టారు. ఈ పనులకు రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు చెల్లించడంలో జాప్యం జరిగిందని ఇంతలోనే పదవీకాలం పూర్తయిందని సర్పంచులు వాపోయారు. పాత సర్పంచులు పేర్కొంటున్నారు ముఖ్యంగా ఎస్ ఎఫ్ సి నిధులు రావాల్సిందని మాజీ సర్పంచులు పేర్కొంటున్నారు. ప్రత్యేక అధికారుల పాలన లోను రెండేళ్లుగా గ్రామ పత్రిక అధికారుల నీడలో ఉన్నాయి. లేకపోవడంతో ప్రజాప్రతినిధులు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు సొంత డబ్బులతో గ్రామాల్లో చిన్న చిన్న పనులు చేయించారు. జబ్బులు మురుగు కాలువలు తీయడం, డాక్టర్ మెయింటెనెన్స్, మరియు పండుగలు తదితర పనులకు ఖర్చు చేశారు వీటికి ప్రభుత్వం నుంచి బకాయిలు రావాల్సి ఉంది.

**పాత బకాయిలు పూర్తయ్యేది ఎప్పుడు**

సర్పంచులు ప్రతిపాదించే పనులను ప్రారంభం పై కొత్తగా ఎన్నికైన సర్పంచులు వేచి చూస్తున్నారు కొత్త సర్పంచులు ఈనెల 22 కురుగు తీరడంతో పాత సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి కొత్తగా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన సర్పంచులు గ్రామంలోని పాత సమస్యలు నిధులు కొరత సమస్యలుగా మారింది కొత్త సర్పంచులు ఏం చేస్తారు అనేది గ్రామస్తులు వేచి చూడవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# దాడి కేసులో నిందితుల అరెస్టు

- గుడెప్పాడు వద్ద వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డ నిందితులు
- సిఐ సంతోష్




ఆత్మకూర్ డిసెంబర్ 21, (తెలంగాణ పత్రిక):

ఇటీవల నీరుకుళ్ళ క్రాస్ రోడ్డు వద్ద జరిగిన దాడిలో తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని అరెస్టు చేసినట్లు సీఐ సంతోష్ తెలిపారు. వివరాల్లోకెళ్తే ఈనెల 11న నీరుకుళ్ళ క్రాస్ రోడ్ వద్ద అర్షం రాజ్ కుమార్ ను కర్రలతో దాడి చేసిన సంగతి తెలిసిందే. కాగా నీరుకుళ్ళ గ్రామానికి చెందిన అర్షం అశోక్, హనుమకొండకు చెందిన దాసరి సాగర్ , తంగళ్ళపల్లి ఆదిత్య, గుంజ కళ్యాణ్ లు పథకం ప్రకారం అర్షం రాజ్ కుమార్ క్రాస్ రోడ్ తన టీ స్టాల్ వద్ద ఈ నలుగురు కావాలనే సిగరెట్లు తాగుతూ అసభ్యకరంగా ప్రవర్తించగా పక్కకు జరగండి, అన్న అర్షం రాజ్ కుమార్ ను కర్రలతో దాడి చేసి చుట్టుపక్కల ఉన్న జనం రాగానే ద్విచక్ర వాహనాలపై పారిపోయారు. అందులో వంగపాడు క్రాస్ రోడ్ వద్ద ప్రమాదవశాత్తు అడ్డం పడగా ఇద్దరికీ గాయాలయ్యాయి వారు చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేరారు. ఆదివారం గుడిపాడు క్రాస్ రోడ్ వద్ద ఆత్మకూరు పోలీస్ వాహనాల తనిఖీలు జరుపుతుండగా అనుమానాస్పదంగా ఉన్న వీరిని పక్కకు తీసుకొని విచారించగా జరిగిన విషయాన్ని వివరించారు వెంటనే ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ తరలించి వారిని అరెస్టు చేసినట్లు సిఐ సంతోష్ తెలిపారు. ఈ తనిఖీల్లో ఆత్మకూర్ ఎస్సై సతీష్, తిరుపతి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొండగట్టు అభివృద్ధికి వేగం దీక్ష మండపం, 100 గదుల నిర్మాణానికి టీటీడీ స్థల పరిశీలన





కొడిమ్యాల డిసెంబర్ 21 తెలంగాణ పత్రిక.

జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గం,మల్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి కీలక ముందడుగు పడింది.ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో టీటీడీ నుంచి మంజూరైన 30 కోట్ల రూపాయలతో దీక్ష మండపం, 100 భక్తుల విశ్రాంతి గదుల నిర్మాణానికి పనులు ప్రారంభం కానున్నాయి.ఈ పనులలో భాగంగా శుక్రవారం టీటీడీ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఈఈ నరసింహ మూర్తి, డీఈఈ పి.వి. నాగరాజు, ఏఈ జె. నాగరాజు,ఏఈఈ చల్మ నాయక్‌లు కొండగట్టు ఆలయాన్ని సందర్శించారు. ఆలయ ఈఓ శ్రీకాంత్ రావు టీటీడీ అధికారులకు స్వాగతం పలికారు.వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, దీక్ష మండపం మరియు 100 గదుల నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాలను టీటీడీ అధికారులు పరిశీలించారు.భక్తులకు సౌకర్యంగా ఉండేలా, భద్రతతో పాటు నిర్మాణ నాణ్యతపై అధికారులు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఈఈ నరసింహ మూర్తి మాట్లాడుతూ, త్వరలోనే అనుకూలమైన ముహూర్తాన్ని నిర్ణయించి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.అందుకు ముందుగా స్థల పరిశీలన చేపట్టామని చెప్పారు.ఈ నిర్మాణాలు పూర్తయితే కొండగట్టు ఆలయానికి వచ్చే భక్తులకు వసతి సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని, ఆలయ అభివృద్ధిలో ఇది మరో ముఖ్యమైన దశగా నిలుస్తుందని అధికారులు తెలిపారు.



# శబరిమల యాత్రకు బయలుదేరిన

## శిష్య బృందానికి అయ్యప్ప అనుగ్రహం లభించాలి

## -ఈదులకంటి గోపాల కృష్ణ గురుస్వామి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక ):

-ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామం అయ్యప్ప సన్నిధానంకు చెందిన అయ్యప్ప మాలదారులు మండల కాలం పాటు అయ్యప్ప దీక్షను పూర్తి చేసి ఆదివారం శబరిమల యాత్రకు బయలుదేరిన వారి శిష్య బృందానికి మార్గమధ్యలో కలిసి ఆశీస్సులు అందించి.. ఇంటింటా అయ్యప్ప నినాద సంకల్పనికి కృషి చేస్తున్న శిష్య బృందానికి రాయపోల్ గంగాదేవి పెద్దమ్మ తల్లి సన్నిధానం ప్రధాన గురుస్వామి ఈదులకంటి గోపాల కృష్ణ గురుస్వామి ఆశీస్సులు అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటి నుంచి అయ్యప్ప దీక్ష తీసుకునే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత ఉందని ఈ దీక్షల వల్ల మన హిందు ధర్మ పరిరక్షణకు మనవంతు కర్తవ్యం నిర్వహించిన వాళ్ళము అవుతామని తెలిపారు.అలాగే అయ్యప్ప మాలదారులు మండలకాలం పాటు భక్తి శ్రద్దలతో, నిష్ఠ నియమాలను పాటిస్తూ వారి దీక్ష ను పూర్తి చేసుకొని శబరిమల యాత్రకు బయలుదేరారు.కాబట్టి వారు శబరి యాత్రను క్షేమంగా ముగించుకొని రావాలని అయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు కుంట్లూర్ రమేష్,నల్ల జగన్,యముడలా రవి,బాలం పవన్ కుమార్,వార్డ్ మెంబెర్ మొలుగు అనిత సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం వితరణ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 21



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన మిట్టపల్లి రాజు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా నర్మాల గ్రామ మాజీ సర్పంచ్ ఏడబోయిన రాజు కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని వాట్సప్ స్టేటస్ పెట్టుకోగా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన వినీల్ రావు మానవత దృక్పథంతో స్పందించి ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపించారు అట్టి బియ్యాన్ని ఆదివారం మృతుడి కుటుంబానికి ఎడబోయిన రాజు మిత్రులతో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో మహానంది అవార్డు గ్రహీత బొంగు మల్లేశం యాదవ్ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం, అధికార ప్రతినిధి మల్యాల రాజ్ వీరు, నాయకులు టేకుమల్ల ప్రవీణ్ గుండెల్లి దర్మేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరుని తొలగించడం భరత జాతికే అవమానం



వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 21 ( తెలంగాణ పత్రిక).

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమం లో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ... మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడం నరేంద్ర మోడీ, అమిత్ షా రాజకీయ కుటిల మనస్తత్వానికి నిదర్శనమని పేర్కొంటూ, ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఏ పథకం ఫిబ్రవరి 2, 2006 అప్పటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ, ప్రధాని మన్మోహన్ సింగ్ గ్రామీణ ప్రాంతాలలో పేదలకు ఉపాధి హామీ కోసం ఏర్పాటు చేశారని దీని ముఖ్య ఉద్దేశం గ్రామీణ పేద కుటుంబాల జీవనోపాధి భద్రతను పెంచడం, సంవత్సరంలో 100 రోజుల ఉపాధి కల్పించడం దీనికి జాతిపిత మహాత్ముని పేరు పెట్టడం జరిగింది. కానీ ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరు తొలగించి పేదల ఉపాధిని తూట్లు పొడిచేందుకు సన్నద్ధం అవుతుందని,ఇది వారి కుటిల రాజకీయ నిదర్శనమని. భారతదేశంలో మహాత్మా గాంధీ పేరుని వారి చరిత్రని తొలగించాలని చేస్తున్న బిజెపి ప్రయత్నం ఎప్పటికీ సఫలీకృతం కాదని, భారతదేశం ఉన్నంతకాలం మహాత్ముని పేరు,ఆశయాలు కొనసాగుతూనే ఉంటాయని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి దేశ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరుని కొనసాగించాలని కోరారు. ఈ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు కంకణాల జగదీశ్వర్ రెడ్డి, బొంగోని ప్రశాంత్, పెద్ది కుమార్, రామకృష్ణ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన వాల్యూడేషన్ యాక్ట్







-టాప్రా రాష్ట్ర అధ్యక్షుడు నారాయణరెడ్డి.
-పెన్షనర్లు సామాజిక బాధ్యత వహించాలి.
-మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి
-ప్రభుత్వాలకు పెన్షన్ ఇవ్వడం వారి బాధ్యత
-టా ప్రా రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి.

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 21:(తెలంగాణ పత్రిక):-

దేశంలో పెన్షన్ పొందుతున్న పదవీ విరమణ చేసిన ఉద్యోగులపై కేంద్ర ప్రభుత్వం వారి పెన్షన్ రాకుండా కుట్ర చేస్తుందని దీన్ని సంఘటిత శక్తితో ఎదుర్కొనాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు అభిప్రాయపడ్డారు. ఆదివారం స్థానిక ఎస్సార్ ఫంక్షన్ లో నల్లగొండ జిల్లా టాప్రా మహాసభలు జరిగాయి. మహాసభల్లో పాల్గొన్న జాతీయ నాయకులు జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ పెన్షనర్లకు హాని కలిగించే కేంద్ర ప్రభుత్వం కుట్ర పండుతుందని తెలిపారు. పదవి విరమణ చేసిన ఉద్యోగి కి తప్పనిసరిగా పెన్షన్ అందించడం రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని దాన్ని నేటి ప్రభుత్వం కాల రాసేందుకు ప్రయత్నిస్తుందనారు. 2026 నుండి ఈమార్పు చేసేందుకు కేంద్రం తన సాయ శక్తుల ప్రయత్నిస్తున్న అన్నారు. దేశంలోని పెట్టుబడిదారులు, కార్పొరేషన్ శక్తుల చేతిలో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వం వారి సలహా మీదకే పెన్షన్ పైన దాడి చేస్తున్నధనరు. ఆర్థిక సంక్షోభాన్ని బూచిరాజు చూపించి పాలసీలను మార్చాలని ప్రయత్నిస్తుందన్నారు. విద్యా వైద్యం భూములు కార్పొరేట్ శక్తులకు కట్ట పెట్టాలని అన్నారు. ఇలాంటి దివాలా కోరు విధానాలపై ప్రజా యుద్ధానికి టాప్ రా సమయత్వం కావాలని సారోజినీన మైన పెన్షన్ ఇవ్వగలరని కోరారు. టాప్రా రాష్ట్ర అధ్యక్షులు నారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పెరుగుతున్నారు ధరలకు అనుగుణంగా ఇవ్వాల్సిన డి ఏను ఇవ్వకపోవడం విచారకరమన్నారు. పెన్షన్ అనేది హక్కు తప్ప దయా దాక్షిణ్యాలతో ఇచ్చేది కాదన్నారు. టా ప్రా రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ నేటి ప్రభుత్వాలు పెన్షన్ ను భారంగా భావిస్తూ ఉన్నాయని ఇది సరైన విధానం కాదని దీనిపై సమగ్రమైన చర్చ జరపి పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కొత్తగా పదవి విరమణచేసిన పెన్షన్లకు బెనిఫిట్స్ ఇవ్వకపోవడం అత్యంత బాధాకరమైనధన్నారు. పెన్షన్ బెనిఫిట్స్ అందక నామయాత్రలు పడుతున్నారని పిల్లల పెళ్లిలు చేయలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. టాప్రా సంఘం దినదినాభివృద్ధి చెందుతూ ఇతర సంఘాలకు దీటుగా పనిచేస్తున్నారు. రాష్ట్రంలోని లు కాప్రా చేసే పనులపై ఆలోచిస్తున్నారని ఇటీవల పార్కు వద్ద జరిగిన ధర్నాలో ఇతర సంఘాలకన్నా టాప్ రా సంఘ సభ్యులు ఎక్కువగా పాల్గొనడం ఇతర సంఘాలు ఆలోచనలో పడ్డాయఅన్నారు. శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో సంపాదక మూలమైన రైతులు కూలీలు చేతివృదారిలో కష్టాలు పాలు చేసేందుకు ప్రభుత్వాలు ఉన్నాయి తప్ప వారి బాధలను తొలగించే దిశగా నిర్ణయం జరగటం లేవని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షనర్లపై సామాజిక రుగ్మతలను తొలగించే బాధ్యత వారిపై ఉందన్నరు. మానవ జీవితంలో ఉన్న మూడు దేశాల్లో చివరి దశ కీలకమైందని తాము ఏమి చేయలేమని వృద్ధాప్యాన్ని మీద వేసుకొని చేతులు ముడుచుకొని కాలక్షేపం చేయటం సరికాదన్నారు. నేటి రాజకీయ రంగం అవినీతి మయం అయిపోయిందని పార్టీలు కంపెనీలుగా మారి లాభాలుగా మలుచుకుంటున్నారు. 30 40 సంవత్సరాలు ఉద్యోగం చేసిన ఉద్యోగస్తులు పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. మాజీ ఎమ్మెల్సీ అలుగుబె ల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వకుండా తప్పించుకుని తిరుగుతుందని ఖజానాలో డబ్బులు లేవని తనను పోసిన డబ్బులు లేవని చెప్పడం ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డికి తగదన్నారు. మహాసభలకు టాప్ రా జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర అధ్యక్షత వహించగా కార్యదర్శి శ్యాంసుందర్ తన కార్యదర్శి నివేదికను మహాసభలో ప్రవేశపెట్టారు. నివేదికపై పలువురు ప్రతినిధులు మాట్లాడుతూ నివేదిక సమగ్రంగా ఉందని తెలిపారు. సమావేశంలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి స్వాగత ఉపన్యాసం చేశారు. సమావేశంలో టాప్ రా ప్రెస్ నాయకురాలు డాక్టర్ లింగా అరుణ ప్రసంగించారు. సమావేశంలో నాయకులు కృష్ణారెడ్డి. అబ్దుల్ ఖాదర్, సమన్వయకర్త పులి కృష్ణమూర్తి కుక్కల గోవర్ధన్ ఏ పీ ఓ కదారి ప్రేమ్చంద్ సీనియర్ సిటిజన్ సంఘం నాయకులు ప్రకాష్ రావు కాపుల ఆర్టీసీ బాధ్యులు రామావతారం టాప్రా రాష్ట్ర కమిటీ మీ రమేష్ ఎల్ మాధవరెడ్డి పాల్గొన్నారు. వాసనను తీసుకున్న తీర్మానాలు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న వాల్యుయేషన్ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వాలి నగదు రహిత వైద్యం అందించాలి మెడికల్ రియంబర్స్మెంట్లు చెల్లించాలి. జిల్లా కార్యవర్గం ఎన్నిక జిల్లా అధ్యక్షులుగా నూకల జగదీష్ చంద్ర కార్యదర్శిగా శ్యామ్ సుందర్ గౌరవ అధ్యక్షులుగా అబ్దుల్ ఖాదర్, కోశాధికారిగా కొక్కడాల గోవర్ధన్, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# జాతీయ లోక్ అదాలత్ లోక్ 21 డిసెంబర్ 2025

-జిల్లా న్యాయ సేవాధికార సంస్థసంగారెడ్డి
-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (DLSA), సంగారెడ్డి ఆధ్వర్యంలో

సంగారెడ్డి డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక ) న్యూస్ ప్రతినిధి

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నాల్సా) మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ (టిఎస్ఎల్సా) మార్గదర్శకాల మేరకు 21 డిసెంబర్ 2025 (ఆదివారం) న సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గారు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్కు ముఖ్య అతిథిగా శ్రీమతి.కె. జయంతి మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి, సంగారెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం నందు న్యాయమూర్తి మాట్లాడుతు, జాతీయ లోక్ అదాలత్ ఉద్దేశాలు అనగా -ప్రజలకు సులభమైన, వేగవంతమైన న్యాయం అందించడం -కోర్టుల్లో పెండింగ్లో ఉన్న కేసుల సంఖ్యను తగ్గించడం -పరస్పర అంగీకారంతో స్నేహపూర్వకంగా వివాద పరిష్కారం చేయించడం -ఖర్చు మరియు సమయాన్ని ఆదా చేయడం. లోక్ అదాలత్లో కేసుల పరిష్కారానికి ఎలాంటి కోర్టు ఫీజు ఉండదు. పెండింగ్ కేసులు పరిష్కారమైతే చెల్లించిన కోర్టు ఫీజు తిరిగి చెల్లించబడుతుంది. లోక్ అదాలత్



అవార్డు సివిల్ కోర్టు డిక్రీగా పరిగణించబడుతుంది. లోక్ అదాలత్ అవార్డు తుది నిర్ణయంగా ఉంటుంది; అప్పీల్ అవకాశం ఉండదు అని తెలిపారు.రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు, భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు అన్నారు.క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమ తమ పై ఉన్నటువంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలి అన్నారు.ఈ లోక్ అదాలత్ నందు పరిష్కరించబడిన కేసుల వివరాలు క్రింద ఉన్నాయి




1.క్రిమినల్ కాంపౌండేల్ కేసులు - 3635
2.సివిల్ కేసులు - 39
3.మోటారు వాహన ప్రమాద పరిహారం కేసులు - 19,Rs.1,31,20000/-
4.బ్యాంకు రికవరి కేసులు - 534
5.సైబర్ క్రైమ్ కేసులు -21
మొత్తం కేసులు - 4248

శ్రీమతి కే జయంతి జిల్లా మొదటి అదనపు సెషన్ జడ్జి సంగారెడ్డి , శ్రీ.DVR తేజో కార్తీక్ ,ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి సంగారెడ్డి , శ్రీమతి.బి.సౌజన్య ,జిల్లా ప్రధాన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి , శ్రీమతి.ఆర్. అనిత ,ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, సంగారెడ్డి , శ్రీమతి కె.ధన లక్ష్మి అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, సంగారెడ్డి., శ్రీమతి టి. దుర్గా రాణి, ప్రత్యేక మొబైల్ కోర్టు న్యాయమూర్తి, సంగారెడ్డి , కోర్ట్ సిబ్బంది, అద్వకేట్లు, పోలీసులు, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ పేరు తొలగింపు సిగ్గుచేటు బీజేపీ మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ నిరసన

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 21 తెలంగాణ పత్రిక

బీజేపీ మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరులో జాతి పిత మహాత్మా గాంధీ గారి పేరును తొలగించడం సిగ్గుచేటని సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ పటాన్చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోల్కూరి నర్సింహారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క గార్ల పిలుపుమేరకు ఆదివారం పటాన్చెరు పట్టణ జాతీయ రహదారిపై నూతన చట్టం ప్రతులను దహనం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ 2004లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని డా.మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారి నాయకత్వంలో గ్రామీణ పేదలు, రైతులు, నిరుద్యోగులు, గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పించాలనే దృఢ సంకల్పంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రూపొందించారని గుర్తు చేశారు. 2006 ఫిబ్రవరి 2న




ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ పథకం ప్రారంభమైందని, ఇందులో 60 శాతం నిధులు కేంద్రం, 40 శాతం రాష్ట్రాలు భరించాలని, సంవత్సరానికి 100 రోజులు పని కల్పించాలని, యంత్రాల వినియోగం కేవలం 10 శాతం వరకు మాత్రమే ఉండాలని చట్టంలో స్పష్టంగా పేర్కొనబడిందని తెలిపారు. పనికి డబ్బులు ఆలస్యమైతే 15 రోజుల్లో న్యాయం చేయాలనే నిబంధన కూడా ఉందన్నారు. కానీ ప్రస్తుతం బీజేపీ మోదీ ప్రభుత్వం కేంద్రం వాటాను 40 శాతానికి తగ్గించి, మిగతా భారాన్ని రాష్ట్రాలపై మోపుతోందని, 100 శాతం యంత్రాలతో పనులు చేయవచ్చని చట్టబద్ధత లేని




బిల్లును తెచ్చి కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తోందని ఆరోపించారు. ఇది ఉపాధి హామీ కూలీల నోటికాడ ముద్ద లాగేసే చర్య అని విమర్శించారు. మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని కాంగ్రెస్ ప్రశ్నిస్తే, రాముడి పేరుతో మత రాజకీయాలు చేయడం బీజేపీ దుర్మార్గపు ప్రచారమని అన్నారు. మహాత్మా గాంధీ గారి పేరు యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ పీసీసీ కార్యదర్శి మతిన్, కాంగ్రెస్ నాయకులు సాయిలు ముదిరాజ్, యువరాజ్, జ్యోతిలక్ష్మి, శ్రీలేఖ, రతన్ సింగ్, ప్రభాకర్, రమేష్, శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నిరసన ర్యాలీ విజయవంతం

**చందూరు/నల్గొండ డిసెంబర్ 21 తెలంగాణ పత్రిక**

ఏఐసీసీ పిలుపు మేరకు టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ సూచనతో ఆదివారం నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత ఆధ్వర్యంలో ఎం ఎన్ ఆర్ ఇ జి ఏ (మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం) చట్టంలో నుండి మహాత్మా గాంధీ పేరు తొలగించిన మోదీ కుట్రలను నిరసిస్తూ నల్ల రిబ్బన్ లతో మహాత్మా గాంధీ చిత్ర పాటలతో నిరసన కార్యక్రమం విజయవంతం జరిగింది. నల్గొండలోని క్లాక్ టవర్ నుండి రామగిరి లోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించాము. అనంతరం గాంధీ విగ్రహం ముందు నిరసన నిర్వహించి మోదీ ఫాసిస్టు ఆలోచనలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 2004 లో సోనియా గాంధీ యూపీఏ చైర్ పర్సన్ గా మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నపుడు దేశంలో ఉపాధి లేక,వలసవెలుతున్న అణగారినవర్గాలో ధైర్యం నింపడానికి 2005 లో ఎం ఎన్ ఆర్ ఇ జి ఏ చట్టం వచ్చిందన్నారు.దేశంలో గత 20 సం.లుగా బిసి, ఎస్సీ, ఎస్టీ ఆదివాసులకు ఎంతో మేలు చేకూరిందని కరోనా లాంటి విపత్కర పరిస్థితులలో దేశ ప్రజలకు




కాపాడిన గొప్ప ఉపాధి చట్టం అని అన్నారు. దేశ సంపదను అంబానీ, అదానిలకు కట్ట బెడుతున్నా బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న సోనియా గాంధీ,రాహుల్ గాంధీలపై కక్ష గట్టిన మోదీ దేశంలో కాంగ్రెస్ నేతల పేర్లు తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 140 కోట్ల హృదయాల్లో మహాత్మా గాంధీ "జాతిపితగా" స్థానం ఉన్నదని గాడ్సే ను పూజించే బిజెపి. గాంధీ సిద్ధాంతాలను వ్యతిరేకిస్తున్నారు. ప్రపంచంలో అనేక దేశాలు గాంధీ సిద్దాంతాలు అనుసరిస్తుంటే బిజెపి మాత్రం వ్యతిరేకించడం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి సునీత, జిల్లా




సీనియర్ నాయకులు కన్నా రావు, సుధాకర్ పోకల దేవదాస్, ఎండి ముంతాజ్ అలీ, చింతమల్ల వెంకటయ్య, గాజుల శ్రీనివాస్, నూనె కోటి, జిల్లేపల్లి పరమేశ్, పగిల్ల శివ, చర్లపల్లి గౌతమ్, పోకల కిరణ్, జెల్ల వెంకటేశ్వర్లు, ఐ ఎన్ టి యు సి చైర్మన్ అంబటి సోమన్న, ఎస్సీ సెల్ చైర్మన్ బోడ స్వామి, పుట్ట వెంకన్న, రాజేందర్ రెడ్డి, సేవాదళ్ చైర్మన్ మేకల సాగర్ రెడ్డి, రావుల పర్వతాలు, లక్ష్మీ నారాయణ, శ్రీనివాస్, కటంవెంకన్న గౌడ్, పల్లె రవి, విశ్వనాధుల శివ చారి, సైదాచారి, లింగయ్య, గోపినాథ్, మహేష్ వివిధ అనుబంధ సంఘాలు మండల పార్టీ అధ్యక్షులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొనారు.

# నర్సంపేటలో ఓ ఫర్టిలైజర్ వ్యాపారి ఇష్టారాజ్యం

-కబ్జాకు గురైన రోడ్డు నాలా .....
-అదికారుల అండదండలతో అక్రమ నిర్మాణం........
-పార్కింగ్ స్థలం లేకున్నా పర్మిషన్ ఎలా ఇచ్చారంటున్న ప్రజలు....
-పట్టించుకునే అధికారే కరవు.....
-వింత పోకడతో గండంగా మారిన సాయిబాబా గుడి దారి...
-కబ్జాలకు కాదేది అనర్హం అన్నట్లుగా వింత పరిస్థితి..

**నర్సంపేట డిసెంబర్ తెలంగాణ పత్రిక**

నర్సంపేటలోని పాకల్ రోడ్డులో ఏకంగా నాలనే కబ్జా చేసేశారు. మాస్టర్ ప్లాన్లో ఉన్న నాలని కబ్జా చేసిన ఓ ఎరువులు పురుగు మందుల వ్యాపారి .. అక్కడ మెట్లను కూడా నిర్మించారు. ఆక్రమణలను అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం సైతం వారికి కొమ్ముకాస్తుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని పాకాల రోడ్డు సమీపంలోని సాయిబాబా గుడికి వెళ్లే దారి ప్రక్కన ఉన్న ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణం వ్యాపారి నగర మున్సిపాలిటీ నిధులతో మాస్టర్వ్లాప్లాన్ ప్రకారం రోడ్డుకు ఇరువైపుల నాలలను





నిర్మించారు. వాటిని కొంతమంది వ్యాపారస్తులు అక్రమంగా ఆక్రమించి వ్యాపార దుకాణం ముందు అక్రమ నిర్మాణం నిర్మించడం ద్వారా రోడ్డు ప్రక్కనే ఉండడం వల్ల వాహనాల రాకపోకకు తీవ్ర అంతరాయం కలగడంతో గుడికి వెళ్లే భక్తులకు తీవ్ర అంతరాయం కలగడంతో నిరాశకు గురి అయ్యారు ఇట్టి విషయంపై పలుమార్లు సంబంధించి అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం కొంత ఆశ్చర్యాన్ని గురిచేసింది. ఇదేమిటని స్థానికులు ప్రశ్నిస్తే తామంతా మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడుకున్నాం.. ఎవ్వరికీ సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదంటూ సమాధానం ఇస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ప్రజలు రాకపోకలు సాగించే దారిని అంతరాయం కలిగించే విధంగా ఉండడంతో ప్రశ్నించిన వారిపై కొంతమంది రాజకీయ నాయకులతో ఫోన్లో మాట్లాడించి అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు...సదరు వ్యాపారి ఆక్రమణకు గురిచేసిన న్యాలాలను గుర్తించి పునర్నిర్మాణం చేసి మరమ్మతు చేయాల్సి ఉండగా మున్సిపాలిటీ అధికారులే తమను నిర్మాణాలను ఏర్పాటు చేసుకోమన్నారంటూ సదరు నిర్మాణదారులు తెలియజేయడం విడ్డూరంగా ఉంది. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు చొరవ తీసుకొని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని కబ్జాకు గురైన నాలాలను కాపాడాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

# ప్రజల గుండెల నుండి గాంధీ పేరును తొలగించలేరు





- సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ ధర్నాలో బిజెపి ప్రభుత్వం పై ధ్వజమెత్తిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక)**

ఉపాధి హామీ పథకం పేరు నుండి గాంధీ పేరును తొలగించడం ముమ్మాటికి దుర్మార్గపు చర్యగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మార్చడం పై రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ధర్నాలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ, అమిత్ షా లు జాతీయ ఉపాధి హామీ పథకం పేరు నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించినంత మాత్రాన ప్రజల గుండెల నుండి గాంధీ పేరును తొలగించలేరని స్పష్టం చేశారు. గాంధీ పేరును తొలగించడం పట్ల మేధావులు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండిస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. నెహ్రూ, ఇందిరా, రాజీవ్ గాంధీ లలో పేర్లే లేకుండా మహాత్మా గాంధీ పేరును కూడా తొలగించే కుట్ర కేంద్రం చేస్తోందని ఆరోపించారు. పేద ప్రజలకు ఉపయోగపడే పథకాలను నీరు కారుస్తోందని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి దీనికి తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. స్వాతంత్ర పోరాటం జరిగినప్పుడు బిజెపి ఎక్కడుందని ప్రశ్నించారు. భారతదేశానికి స్వాతంత్రాన్ని సిద్ధింప చేయడంలో గాంధీ నాయకత్వం చేసిన కృషిని భారత జాతి ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. మంద బలం, అధికార బలం ఉందని గాంధీ పేరును తీసి వేస్తున్నారని విమర్శించారు. గ్రామాల్లో గాంధీ విగ్రహాలని తొలగించే దమ్ము ఉందా అని నిలదీశారు. గాంధీ విగ్రహాలను టచ్ చేయడం, భారతీయ కరెన్సీ పై గాంధీ బొమ్మను తొలగించే సాహసం చేయలేరు అన్నారు. అసలు స్వాతంత్ర ఉద్యమంతో ఏమాత్రం సంబంధం లేని బీజేపీ పార్టీ స్వతంత్ర సమరయోధుల త్యాగాలను విస్మరిస్తోందని విమర్శించారు. పదేళ్ల బిజెపి పాలనలో పేదలకు ఉపయోగపడే ఒక్క పథకము తీసుకురాలేదన్నారు. దేశంలో ప్రజలను మతాల వారీగా విభజించి పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని కాంగ్రెస్ ప్రభుత్వంలో తిరిగి గాంధీ పేరు పెడతామని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం నుండి గాంధీ పేరును తొలగిస్తే టిఆర్ఎస్ నాయకులు నోరు ఎందుకు మెదపడం లేదని ప్రశ్నిస్తూ బిజెపి, టిఆర్ఎస్ చీకటి దోస్తానా బయటపడిందని వివరించారు. పంచాయతీ ఎన్నికల్లో 25శాతం కు పడిపోయిన పార్టీని కాపాడుకోవడానికి కేసీఆర్ ఈరోజు తన పార్టీ కార్యాలయానికి వస్తున్నారని అక్కడికి కాదు అసెంబ్లీకి రా అని సవాల్ చేశారు. రాష్ట్రంలో బిజెపి బీఆర్ఎస్ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు పెట్టాల్సిందేనని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున హాజరయ్యారు.

# సిరిసిల్ల రైస్ మిల్లులో హమాలీ కూలీలకు హెచ్ఐవి పరీక్షలు

-హమాలీ కూలీలకు హెచ్ఐవి పరీక్షలు నిర్వహించిన ఇన్ఫోసెమ్ సంస్థ




**సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 21, తెలంగాణ పత్రిక**

సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని రైస్ మిల్లులో పనిచేస్తున్న హమాలీ కూలీలకు ఇన్ఫోసెమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం హెచ్ఐవి పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూలీలకు హెచ్ఐవి వ్యాధి గురించి అవగాహన కల్పించడంతో పాటు, ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇటువంటి పరీక్షలు ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని నిర్వాహకులు సూచించారు.ఈ కార్యక్రమంలో సీబీఓ సభ్యుడు శ్రీనివాస్, ఓఆర్డబ్ల్యూ నరేష్ పాల్గొని పరీక్షల నిర్వహణలో సహకరించారు. అలాగే కూలీలతో మాట్లాడి హెచ్ఐవి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వైద్య సేవలు అందుబాటులో ఉన్న విధానాలపై వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని ఇన్ఫోసెమ్ సంస్థ డైరెక్టర్ మహేష్ తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కోదాడ : డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక)**

2000-21 సం లో స్థానిక కోదాడ లో విశ్వ భారతి హై స్కూల్ 10,వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి 25 సంవత్సరాల తరువాత కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి తమ గురువులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ అభిమానాన్ని చాటుకుని, అప్పటి తీపి గుర్తులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇలాస్, శ్రీను, సైదులు, అభిలాష్, రాజేష్,ప్రవీణ్, సుహాసిని, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



**(తెలంగాణ పత్రిక డిసెంబర్ 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

ఈరోజు మధిర పట్టణంలోని మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మరియు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ పరిశీలించటం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని సన్నబియానికి 500 రూపాయలు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాలు జమ చేస్తుందని అన్నారు .సన్నబియానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ధన్యవాదాలు తెలియజేశారు... రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర ప్రభుత్వం రైతులు వద్ద నుంచి చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తుందని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బానవత్ వెంకటరమణ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, ఆవుల కిరణ్, అల్లాడి గోపాలరావు మొదలగు వారు పాల్గొన్నారు

# సోమవారం ప్రజావాణి రద్దు

-సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 21, తెలంగాణ పత్రిక**



సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో (సోమవారం) ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. రెండో సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 లో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు ఈ నెల 22వ తేదీన (సోమవారం) ప్రమాణ స్వీకారం చేయనున్నందున అధికార యంత్రాంగం ఆయా పనులలో నిమగ్నమై ఉంటారని పేర్కొన్నారు. ఈ కారణంగా ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని తెలిపారు.








# జగిత్యాల్ రూరల్ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా పోట్టవత్తిని సతీష్....!

**జగిత్యాల, తెలంగాణ పత్రిక,డిసెంబర్ 21:**



జగిత్యాల్ రూరల్ మండలాల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా కన్నాపూర్ గ్రామసర్పంచ్ పోట్టవత్తిని సతీష్ గారు ఎన్నికయ్యారు, ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన సర్పంచ్ ల ఫోరం ఏర్పాటుపై పలువురు చర్చించారు ఈ సమావేశంలో కన్నాపూర్ సర్పంచ్ గారిని అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. రూరల్ మండలానికి సంబంధించిన 15 మంది సర్పంచులు సంతకాల రూపంలో ఎన్నిక జరిగినట్టు మీడియాకు తెలియజేసారు. మిగిలిన ఉప అధ్యక్షుడి, ప్రధాన కార్యదర్శి లను రేపటి ప్రమాణ స్వీకారం తరువాత ఎన్నుకుంటామని తెలియజేసారు,ఈ సందర్భంగా రూరల్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా ఎన్నికైనటువంటి పొట్టవత్తిని సతీష్ కి పలువురు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు

# రాజకీయాలు వేరు... నిస్వార్థంగా చేస్తున్న సేవలు వేరు... అని మరోసారి నిరూపించుకున్న గుత్తా...



**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక)**

రఘునాథపాలెం మండలం, చిమ్మపూడి గ్రామంలో గత 8 సంవత్సరాలుగా కుల, మత, రాజకీయాలకు అతీతంగా సమాజ సేవ చేస్తూ ఎవరైనా నిరుపేదలు మరణిస్తే వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందిస్తున్న ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి, చిమ్మపూడి గ్రామ 1వార్డు నెంబర్ గుత్తా చంద్రకళ & వెంకటేశ్వర్లు దంపతులు చిమ్మపూడి గ్రామంలో ఈ మధ్యనే స్వర్గస్తులైన నిరుపేద మహిళ వాడపల్లి సుందరమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 50 కేజీలు బియ్యాన్ని అందించడం జరిగింది. ఇంకా ఈకార్యక్రమంలో 2వార్డు నెంబర్ గుండ్ల ముత్తయ్య, 7 వార్డు నెంబర్ దేశగాని నరసయ్య,10 వార్డు నెంబర్ దంతాల వెంకటేష్, మాజీ గ్రామ వార్డు నెంబర్లు కాలింగి వీరబాబు, మద్దుల నాగేశ్వరావు, గ్రామ పెద్దలు సురంశెట్టి. ఉపేందర్, పోతురాజు సంగయ్య, సుందరమ్మ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది

# మానవత్వం చాటుకున్న జగిత్యాల ట్రాఫిక్ కానిస్టేబుల్ చంద్రశేఖర్



**జగిత్యాల జిల్లా :తెలంగాణ పత్రిక ప్రతినిధి 21-డిసెంబర్**

జగిత్యాల కొత్త బస్టాండ్ ఆవరణలో టీవీఎస్ ఎక్స్ఎల్ ఆగి ఉన్న ఆటో ని డి కొట్టడం తో టీవీఎస్ ఎక్స్ఎల్ పై వెళుతున్న వ్యక్తి అక్కడే స్పృహ కోల్పోగా వెంటనే డ్యూటీ లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ (ఎచ్జి 799) సిఆర్పి చేసి అ వ్యక్తి ని ప్రాణాపాయ స్థితినుశీడి కాపాడి వెంటనే 108 కి సమాచారం అందించి జగిత్యాల జిల్లా ప్రభుత్వ దవాఖాన కు తరలించడం జరిగింది

# వారాల సంఘం ఆత్మీయ కుల సమ్మేళనంలో సిరిసిల్ల వారాల సభ్యులు

**-సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక)**

తెలంగాణ వారాల సంఘం ఆత్మీయ కుల సమ్మేళనం ఆదివారం హైదరాబాద్ చంపాపేట్ లో మినర్వా గార్డెన్లో జరిగింది. ఈ సమ్మేళనానికి వారాల సంఘం సిరిసిల్ల నేతలు భారీ ఎత్తున హాజరయ్యారు. ఈ సమ్మేళనంలో తెలంగాణ వారాల సంఘం అధ్యక్షులు గాజుల అంజయ్య చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఉమ్మడి జిల్లా నుండి నాలుగు బస్సులు చొప్పున 40 బస్సులు, వారాల కుల బాంధవులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్లకు చెందిన వారాల సంఘం రాష్ట్ర కార్యదర్శి దుబాల వెంకటేశం, పట్టణ అధ్యక్షులు గుండమీది రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి పసుల సుందర్ తదితరులు పాల్గొన్నారు.



# సిఎస్ఐ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**-సర్పంచ్ నాగేశ్వరావుకు ఘన సన్మానం**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 21(తెలంగాణ పత్రిక)**

కొణిజర్ల మండలం: చిన్నగోపతి గ్రామంలో సీఎస్ఐ క్రీస్తు దేవాలయంలో సెమీ క్రిస్మస్ సందర్భంగా గ్రామ సర్పంచ్ సవల్ల నాగేశ్వరావు చేతుల మీదగా చీరలు పంపిణీ చేశారు నూతన సర్పంచ్ ని పాస్ట్రేట్ చైర్మన్ రెవరెండ్ జి.విజయరాజు, పాస్ట్రేట్ కమిటీ నెంబర్లు శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పొట్లపల్లి శీను, కొట్టే సెడ్రక్, లింగాల విజయరాజు, గుడిమళ్ల దేవ సహాయం, జూపూడి ప్రవీణ్ ,గుడిమల్ల



రవి కిషోర్, గొర్రె ముచ్చు ప్రసన్న , కంటెపూడి రూతమ్మ, వినుకొండ అరుణ,పాగ కృపమ్మ, కురెల్లి



సుజాను, కూరెల్లి మరియమ్మ, లింగాల రాహేలు, సంపూర్ణ, లింగాల మేరమ్మ తదితరులు పాల్గొని సెమీ క్రిస్మస్ ని విజయవంతం చేశారు

# అమ్మ వనంలో భక్త గణం..

**-వన దుర్గమ్మను దర్శించి తరించిన భక్తజనం**
**-తీరొక్క మొక్కులు చెల్లించుకున్న భక్తులు**
**-మంజీరా లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు**
**-వన దుర్గమ్మ నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల క్షేత్రం**

**పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్ 21:(తెలంగాణ పత్రిక)**

దేశంలోనే రెండో వన దుర్గ మాత ఆలయంగా.. జనమేజయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వన దుర్గ మాత క్షేత్రం ఆదివారం భక్తులతో జనసంద్రమైంది. వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయలకు భక్తులు పోటెత్తారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆలయ అర్చకులు వేకువజామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వన దుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు.

చెక్ డ్యామ్, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నది పాయలో పుణ్యస్నానాలు ఆచరించి



వనదుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. అమ్మ దర్శనంతో భక్తులు తన్మయత్వం చెందారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుళ్ళ మధ్య బోనాలు, ఓడిబియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.



భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. వన దుర్గమ్మ.. దీవించమ్మ.. అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాటు చేశారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# నూతన సర్పంచ్ ల సన్మాన మహోత్సవ వేడుకలు





**కోదాడ : డిసెంబర్ 21 (తెలంగాణ పత్రిక)**

నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాలలో ప్రథమ పౌరుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా కృషి చేస్తూ గ్రామాల్లో శాంతిభద్రతలు కాపాడాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కోదాడ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను, ఉప సర్పంచ్ లను వార్డు సభ్యులను కోదాడ పట్టణంలోని దేగ బాబు ఫంక్షన్ హాల్ లో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తో కలిసి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కష్టపడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు,గెలిచిన వారికి అభినందనలు తెలుపుతూ ఓడిపోయిన వారికి పార్టీ ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తుందని భరోసానిచ్చారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులను ప్రోత్సహించేందుకు ప్రతి గ్రామానికి 25 నుంచి 30 ఇందిరా ఇల్లులు మంజూరు చేసేందుకు అర్హుల జాబితా తయారు చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదోడు కడుపునిండా అన్నం తినేలా ఆరు కేజీల ఉచిత సన్న బియ్యం ఇస్తున్నామని అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, యువతకు ఉద్యోగ కల్పన లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తు ముందుకు వెళు _న్నామని తెలిపారు.కోదాడ పట్టణంలో 30 పడకల ఆసుపత్రిని 26 కోట్లతో వంద పడకల ఆసుపత్రికి అప్డేట్ చేపించి నిర్మాణ పనులు జరుగుతున్నాయని, అలాగే 50 కోట్ల రూపాయలతో జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేపించి త్వరలో పనులు ప్రారంభమవుతాయని అన్నారు. పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో వందల కోట్లతో రహదారులు నిర్మిస్తున్నామని పాత సబ్ స్టేషన్ లకు మరమ్మత్తులు చేపించి, నూతన సబ్ స్టేషన్ లను నిర్మించి విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నామని తెలిపారు. మోతె మండలంలో 300 కోట్ల రూపాయలతో 45 వేల ఎకరాలకు నీరు అందించే మోతె లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మంజూరు చేసి భూసేకరణ పనులు జరుగుతున్నాయని, రెడ్లకుంట లిఫ్ ఇరిగేషన్ కు 40 కోట్లు మంజూరు చేసి వచ్చే జూన్ నాటికి అందుబాటులో కి తెచ్చేలా పనులు జరుగుతున్నాయని,శాంతినగర్లో 50 కోట్లతో 5000 ఎకరాలకు నీరు అందించేలా నూతన లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులు జరుగుతున్నాయని జూన్ చివరి నాటికి పూర్తయి సాగునీరు అందించేందుకు పనులు జరుగుతున్నాయని, = 9 లిఫ్ట్ ఇరిగేషన్ కు మరమ్మతులు చేపట్టి పైపులైన్లనిర్మించామని, రెడ్లకుంట మేజర్ కాల్వకు లైనింగ్ చేస్తున్నామని కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో ప్రతి ఎకరాకు నీరందించి సస్య శ్యామలం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ప్రస్తుతం రాజకీయాలు డబ్బుమయమయ్యాయని గతంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తే ఓట్లు వేశారని ఇప్పుడు పూర్తిగా కమర్షియల్ కావడం చాలా బాధాకరమని ఇలాంటి రాజకీయాలను ఎవరూ ప్రోత్సహించకూడదని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. గ్రూప్ తగాదాల వల్ల కొన్నిచోట్ల తక్కువ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులు ఓడిపోవడం జరిగిందని గ్రామస్థాయిలో, మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో నాయకుల తగాదాల వల్ల పార్టీకి చెడ్డ పేరు వస్తే సహించేది లేదని ప్రతి ఒక్కరూ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని హెచ్చరించారు. కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి,నేను నిరంతరం కృషి చేస్తున్నామని 2023 డిసెంబర్ 7న మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి నేటి వరకు ఎలాంటి సెలవులు తీసుకోకుండా రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి పరచాలో అలా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని మీరు గర్వించేలా మీ ఉత్తమన్న నిజాయితీగా రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలు నిర్వర్తిస్తూ వచ్చే ఐదేళ్లు కూడా మన ప్రభుత్వం ఉంటుంది కాబట్టి ఈ ఎనిమిదేండ్లు కోదాడ నియోజకవర్గాన్ని నెంబర్ వన్ నియోజకవర్గం గా అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. తదుపరి కోదాడ నియోజకవర్గంలో గెలిచిన నూతన సర్పంచులను, ఉపసర్పంచులను, వార్డు సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమం లో గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు,పి సి సి డెలిగేట్ చింతల లక్ష్మీనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ లో ఉద్రిక్తత వెల్ఫేర్ అసోసియేషన్ మహాధర్నా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 21 తెలంగాణ పత్రిక**

ఉప్పల్ భగాయత్ లో ఏర్పాటు చేసిన బాలాజీ వైన్ షాపును తొలగించాలని కోరుతూ వైన్ షాపు వద్ద రోడ్డెక్కిన మహిళలు మహా ధర్నా చేపట్టారు కాలనీ మహిళలకు మద్దతుగా మహిళా సంఘాలు కాలనీ వాసులు, బీజేపీ నాయకులు తెలంగాణ జాగృతి బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు సంఘటనా స్థలానికి బారీగా చేరుకున్న పోలీసులు ప్రశాంతంగా ఉంటుందని ఉప్పల్ భగాయత్ లో నివాసాలు ఏర్పాటు చేసుకుంటే వైన్ షాప్ తో ప్రశాంతత కరువైందని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు ఉప్పల్ భగాయత్ లో 500 సంవత్సరాల చరిత్ర గల కాలభైరవ స్వామి ఉన్న ఆలయంకి సమీపంలో బాలాజీ వైన్ షాప్ ఏర్పాటును మహిళలు తీవ్రంగా





ఖండిస్తున్నారు భారీగా మహిళలు వైన్ షాప్ ను ముట్టడించారు ఈ సందర్భంలో తీవ్ర ఉద్రికథ నెలకొంది భద్రత నడుమ పోలీసులు వైన్ షాప్ ను తాత్కాలికంగా మూయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు నెల రోజులుగా వైన్ షాప్ పెట్టిందంటూ కాలనీ వాసులము తెలుపుతున్న అధికారులు నాయకులు ఎవరు పట్టింపులేకుండా వ్యవహరిస్తున్నారు ఈ వైన్ షాప్ వెనుక ఎవరు ఉన్న ఊరుకోను అవసరమైతే నిరవహిక దీక్ష లు చేపడుతారు ఇంట్లో నుండి పిల్లలు బయటకు రావాలంటే బయపడుతున్నారు వైన్ షాప్ వద్ద మద్యం కొని కాలనీలలో త్రాగి భయాందోళనకు గురిచేస్తున్నారు తక్షణమే వైన్ షాపును ఇక్కడి నుండి తరలించాలి

# గిరిజన నిరుద్యోగులైన యువకులు జీవితంలో ఒక గోల్ ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలి





## -జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్

**చర్ల, డిసెంబర్ 21(తెలంగాణ పత్రిక) :**

పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులు గ్రామంలో ఉన్న నిరుద్యోగులైన యువకులు జీవితంలో ఒక గోల్ ఏర్పాటు చేసుకొని అనుకున్నది సాధించే వరకు పట్టుదలతో శ్రమించి తాను కోరుకున్న జీవితాన్ని సాధించి, లక్ష్యానికి చేరుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ యువకులకు, విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఆదివారం చర్ల మండలంలోని పెద్ద మిడిసి లేరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు కెరిర్ గైడెన్స్ మరియు యువతకు వివిధ జీవనోపాధికి సంబంధించిన అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాల వేసి వందేమాతర గీతం ఆలపించిన అనంతరం విద్యార్థులను మరియు యువకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఇంటర్మీడియట్ డిగ్రీ ఇతర కోర్సులు చేసుకుంటూ ఉన్నత చదువులు చదవడానికి ఐఐటి, ఎయిమ్స్, నీట్ కోచింగ్ తీసుకొని మంచిర్యాంకును బట్టి సీట్లు సంపాదించుకొని వివిధ హోదాలలో ఉద్యోగాలు పొందవచ్చని అన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే జీవితంలో తప్పకుండా ఉన్నత స్థానంలో ఉంటారని, అందుకు సంబంధిత ఉపాధ్యాయులు ప్రతిరోజు విద్యార్థినీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ సంబంధించిన అంశాలు రోజువారి పాటాలతో పాటు వీటి గురించి కూడా అవగాహన కల్పించాలని అన్నారు. నిరుద్యోగులైన గిరిజన యువకులు వ్యవసాయం మరియు మన గ్రామంలోనే దొరికే సహజ వనరులతో కుటీర పరిశ్రమల లాంటివి పెట్టుకొని జీవనోపాధి పొందవచ్చు అని, చదువుకున్న యువకులు ఖాళీగా ఉండకుండా తమకు నచ్చిన రంగాన్ని ఎన్నుకొని ఉపాధి అవకాశాలు పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఎంఈఓ సమ్మయ్య, అగ్రికల్చర్ ఏడి తాతారావు, డాక్టర్ సోమరాజు దొర, గ్రామ సర్పంచులు, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



**మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 21: (తెలంగాణ పత్రిక): -**

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం అయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ నియోజకవర్గం మాడ్గులపల్లి మండల కేంద్రంతో పాటు తోపుచర్ల వేములపల్లి మండలం రావులపెంట గ్రామాలలో అభిమానులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి అభిమానులు స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనహృదయ నేత జగన్మోహన్ రెడ్డి 2026 ఎన్నికల్లో అఖండ విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మౌలాలి జావిద్, కట్టా గణేష్ రెడ్డి, కట్టా సురేందర్ రెడ్డి, గడ్డం కరుణాకర్ రెడ్డి, శీలం జగన్, తదితరులు పాల్గొన్నారు.

# సేవ నాయకత్వ రంగాలలో ప్రతిభ కనపరిచిన సౌజన్యకి అరుదైన గౌరవం



**చర్ల, డిసెంబర్ 21(తెలంగాణ పత్రిక) :**

చర్ల మండల కేంద్రంలో నివాసం ఉంటున్న కుప్పాల సౌజన్య హైదరాబాద్ లో సమాజ సేవ నాయకత్వ రంగాలలో విశేష ప్రతిభ కనపరచడంతో ఆమెకు అరుదైన గౌరవం లభించింది. యాష్లిన్ పబ్లికేషన్స్ నిర్వహించిన విరాస - ది ఎసెన్స్ ఆఫ్ హర్ కార్యక్రమంలో ఆమెను ఘనంగా సత్కరించారు. డిసెంబర్ 20న జరిగిన ఈ కార్యక్రమంలో రాజకీయ, సామాజిక వ్యాపార రంగాలలో మహిళల సాధికారతను గుర్తించే క్రమంలో ఆమెకు ఈ పురస్కారాన్ని అందజేసారు. అందం, మేధస్సు అంతకు మించి“ అనే నినాదంతో మహిళల్లోని నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఈ వేదికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుప్పాల సౌజన్య విరాస - ది ఎసెన్స్ ఆఫ్ హర్“ మ్యాగజైన్ వాల్యూమ్లో సభ్యులుగా చేరడం పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో ఫార్మా కంపెనీలో క్యాంటీన్ నడుపుతూ మహిళలకు ఉపాధి కల్పిస్తూ కరోనా టైంలో స్టడీ సర్కిల్లో ఇంటికి వెళ్లలేక ఆగిపోయిన పిల్లలకు తన క్యాంటీన్ నుండి ఆహారం, పండ్లు, మెడిసిన్ అందిస్తూ రెయిన్బో హాస్పిటల్ కు వెళ్లి పేదవారికి ఆహారం, పండ్లు మెడిసిన్ తో పాటు అనేక సేవలు అందించిన కుప్పాల సౌజన్య చర్ల లో కూడా అనేక సేవా కార్యక్రమాల్లో ఆమెకు తోచిన సహాయం అందిస్తూ ప్రజల మనసును గెలుసుకుంటు రాజకీయాల్లో కూడా చూరుకైన పాత్ర పోషిస్తూ అందరి అభిమానాలు తొరగొన్నది. ఈ అరుదైన గుర్తింపు పొందిన కుప్పాల సౌజన్యకు పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ఎయిమ్స్ లో ప్రతిభ కనబరిచిన పేటవాసి...

**డిసెంబర్ 21(తెలంగాణ పత్రిక) : /సూర్యాపేట**



జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ కుమార్తె డాక్టర్ నీతు శ్రీ ఎయిమ్స్ డి ఎం న్యూరాలజీ విభాగంలో ఆల్ ఇండియా 34 ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ మాట్లాడుతూ పేదలకు వైద్యం అందించేలా నీతు శ్రీ కష్టపడి చదవడం జరిగిందన్నారు. ఆల్ ఇండియా 34 ర్యాంకు సాధించడం గర్వంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. కష్టపడితే సాధించలేను లేనిది అంటూ ఏదీ లేదని నీతు శ్రీ చేసి చూపించారని. ఈ సందర్భంగా నీతూ శ్రీ మాట్లాడుతూ ఒక ప్రణాళిక ప్రకారం చదువుతే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు ఆమెను అభినందించారు.